అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :255 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 24 - మార్చి - 2026

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..



రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది.

అమరావతి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. మిగతా..2లో

## ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు... చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు



చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది.

యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది.

ఢిల్లీ :అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని స్పష్టం చేసింది. చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది. యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది. అసలు చొరవ తీసుకోవాల్సిందీ, యుద్ధ విరమణ ప్రతిపాదన చేయాల్సిందీ యుద్ధం ప్రారంభించిన దేశం (ఇజ్రాయెల్) అని ఇరాన్ ఉద్ఘాటించింది. మిగతా..2లో

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు: హరీశ్ రావు ఆగ్రహం



2

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు.
- ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు.

హైదరాబాద్: ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడుతూ,

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా
# విభజిస్తున్నాం



- హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
- నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు.
- త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు.

పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మిగతా..2లో

## అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క



- ★ గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు.
- ★ ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు.
- ★ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో మిగతా..2లో

## ప్రభుత్వ అధినేతగా మోదీ రికార్డ్.. అభినందించిన చంద్రబాబు, పవన్, జగన్



2

- భారత ప్రధానిగా మొత్తం 8,931 రోజులు నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా సేవలు అందించడంపై ప్రధానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
- 'ఆయన ప్రస్థానం కేవలం పదవీకాలానికి సంబంధించింది కాదు. ఇది తిరుగులేని సంకల్పం, అలుపెరగని అంకితభావం,

ఢిల్లీ : భారతదేశంలో ప్రభుత్వ అధినేతగా సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక రికార్డు

## రైతు రుణమాఫీ ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో లేదు



- పార్లమెంటుకు చెప్పిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వెల్లడి

ఎలాంటి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో వెల్లడించారు. అయితే, రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, వాటిలో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా సకాలంలో తగినంత రుణం అందించడం కూడా ఉందన్నారు. ఈ కేసీసీ కింద రూ. 3 లక్షల వరకు పంట రుణాన్ని రాయితీ వడ్డీ రేట్లకు అందిస్తున్నామని తెలిపారు. సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) కింద సకాలంలో తిరిగి చెల్లిస్తే అదనపు ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామని గుర్తు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జారీ చేసిన ప్రాధాన్య రంగ రుణాల మార్గదర్శకాల ప్రకారం అనుబంధ కార్యకలాపాల రుణాలతో సహా, పూచీకత్తు లేని స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రూ. 1.60 లక్షల నుంచి రూ. 2 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. అలాగే వ్యవసాయంతో సహా ఆర్థిక వ్యవస్థలోని మిగతా..2లో

## 5 రోజులు దాడులు చేయబోమని
# ట్రంప్ కీలక ప్రకటన

వార్నింగ్ లకు భయపడిపోయారని ఇరాన్ ఎద్దేవా



- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై 5 రోజుల వరకూ దాడులు చేయం : ట్రంప్
- ఇంధన మౌలిక వసతులపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

ఢిల్లీ : ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. మిగతా..2లో

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...



2

- రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్
- రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది.
- నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది.

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు

## తెలంగాణ కేబినెట్ ముందుకు
# 10 కీలక బిల్లులు

తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది.

ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.



హైదరాబాద్: అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మొత్తం 10 కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్
# ఏపీ తలరాతనే మార్చేసింది



- "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను.
- నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను.
- 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది.

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్... శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి

చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ప్రభుత్వ అధినేతగా మోదీ రికార్డ్.. అభినందించిన చంద్రబాబు, పవన్, జగన్

సృష్టించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. ఇక సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారమే ప్రధానిని అభినందించిన విషయం తెలిసిందే. ఈ అసాధారణ మైలురాయిపై పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా మొత్తం 8,931 రోజులు నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా సేవలు అందించడంపై ప్రధానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఆయన ప్రస్థానం కేవలం పదవీకాలానికి సంబంధించింది కాదు. ఇది తిరుగులేని సంకల్పం, అలుపెరగని అంకితభావం, భారత సేవకే అంకితమైన జీవితం. అట్టడుగు స్థాయి నాయకత్వం నుంచి ప్రపంచ వేదికపై దేశానికి మార్గనిర్దేశం చేసే వరకు, 'దేశమే ప్రథమం' అనే స్పష్టమైన దార్శనికతతో ఆయన పాలనను పునర్నిర్వచించారు" అని పవన్ కల్యాణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఆయన నాయకత్వం క్రమశిక్షణ, త్యాగం, అసమానమైన పనితీరుకు నిదర్శనమని, దేశ మౌలిక సదుపాయాల బలోపేతం, పేదల సాధికారత, డిజిటల్ విప్లవం, ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచడం వంటి అంశాలు లక్షలాది మందికి స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రభుత్వ అధినేతగా 8,931 రోజులు పూర్తి చేసుకుని, ప్రజాసేవలో చారిత్రక మైలురాయిని నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక అభినందనలు. ఈ ఘనత ఒక వ్యక్తి సంకల్పానికి, దృఢచిత్తానికి నిదర్శనం. దేశ సేవలో మీకు మరింత శక్తి, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను" అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతకుముందు సీఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రధానిని అభినందించారు. దేశ పురోగతి, శ్రేయస్సు కోసం ప్రధాని మోదీ అంకితభావం, దార్శనిక నాయకత్వానికి ఈ ఘనత ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. కాగా, సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించి, భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వ అధినేతగా పనిచేసిన నేతగా నిలిచారు.

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం

మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క

ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.


## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు: హరీశ్ రావు ఆగ్రహం

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

## ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు... చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు: ఇరాన్ ప్రకటన

ఇవాళ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదంగా సాగాయి. అందుకే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని రక్షణ శాఖను ఆదేశించాను. ఈ చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ దీనిపై ఘాటుగా స్పందించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని ఇరాన్ అధికారిక మీడియా వర్గాలు తేల్చిచెప్పాయి. ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం.. తమ హెచ్చరికల కారణంగానే ట్రంప్ వెనక్కి తగ్గారని, తన ఓటమిని కప్పిపుచ్చుకోవడానికే చర్చల నాటకం ఆడుతున్నారని ఇరాన్ వర్గాలు ఆరోపించాయి. గతంలో విధించిన 48 గంటల గడువు ముగుస్తుండటంతో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ చెబుతుండగా, మరోవైపు ఇరాన్ ఖండిస్తుండటంతో గందరగోళం నెలకొంది. మరోవైపు, ట్రంప్ ప్రకటన ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి.

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..



ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

### మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన



30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈరోజు ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# 5 రోజులు దాడులు చేయబోమని ట్రంప్ కీలక ప్రకటన

### మొదటి పేజీ తరువాయి

ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు. ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమాసియాలో తమ మధ్య ఉన్న శత్రుత్వాలకు సమగ్ర పరిష్కారం కనుగొనే దిశగా అమెరికా, ఇరాన్ గత రెండ్రోజులుగా ఫలవంతమైన చర్చలు జరిపాయని తెలియజేశారు. ఈ వారం అంతటా తమ మధ్య లోతైన, సవివరమైన, నిర్మాణాత్మక చర్చలు కొనసాగనున్నాయని పోస్టుచేశారు. సానుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై జరపాల్సిన అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని యుద్ధ శాఖను ఆదేశించానని పేర్కొన్నారు. అయితే, పూర్తి నిర్ణయం మాత్రం ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలు, చర్చల ఫలితాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ రాసుకొచ్చారు. అటు తమ హెచ్చరికలతో ట్రంప్, భయపడిపోయారని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రకటించింది. యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ అంతటా మైన్‌లు పెడతామని, గల్ఫ్‌లోని విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని తాము చేసిన హెచ్చరిక వల్లే ఆయన వెనక్కి తగ్గారని పేర్కొంది. నిర్మాణాత్మక చర్చలు జరిగాయన్న ట్రంప్ వాదనను తిరస్కరించింది. ట్రంప్‌తో ప్రత్యక్షంగా గానీ మధ్యవర్తుల ద్వారా గానీ ఎలాంటి చర్చలు జరగలేదని పేర్కొంది. అటు ఇరాన్ సైన్యం కూడా ట్రంప్‌ను ఎద్దేవా చేసింది. హే ట్రంప్, నిన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నామంటూ ఖతమ్ అల్-అన్బియా కేంద్ర ప్రధాన కార్యాలయ ప్రతినిధి ఇబ్రహీం జొల్ఫఘారి ఎగతాళి చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ చేసిన పోస్టును ఉటంకిస్తూ జొల్ఫఘారి ఒక వీడియో



క్లిప్ విడుదల చేశారు. మరోవైపు ఇరాన్ విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తామని ట్రంప్ ప్రకటన చేయగానే ఇంధన ధరలు అమాంతం పడిపోయాయి. బ్యారెల్ ముడి చమురు ధర 13 శాతం, అంటే సుమారు 17 డాలర్లు తగ్గి 96 డాలర్లకు చేరుకుంది.

# రైతు రుణమాఫీ ప్రతిపాదన- కేంద్రం పరిశీలనలో లేదు

### మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్య రంగాలకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి తగినంత రుణ ప్రవాహం ఉండేలా చూస్తున్నామని లోక్‌సభకు ఇచ్చిన సమాధానంలో తెలిపారు. వీటితోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద రైతులకు నేరుగా నగదు బదిలీతో పాటు పంటల బీమా అందిస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు సాయుధ దళాల్లో పని చేస్తూ తీవ్రమైన వైకల్యం సంభవించి సర్వీస్ నుంచి వైదొలగిన సైనికులు పొందే వైకల్య పింఛనుకు ఆదాయపు పన్ను మినహాయింపుపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆ పన్ను మినహాయింపును నిలిపివేయడం లేదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఇంతకుముందు ఉన్న మినహాయింపు, దాని పరిధిని షరతులతో సహా కొనసాగేలా చూసేందుకే ప్రస్తుత నిబంధనను చేర్చినట్లు ఆమె వివరించారు. "2025 ఆదాయపు పన్ను చట్టం అమల్లోకి రావడంతో 1922 ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించిన మినహాయింపు నిబంధనలు అమలులో లేకుండా పోయాయి. అందువల్ల, కొత్త చట్టంలో స్పష్టమైన నిబంధన లేనందున మినయింపు రద్దయి ఉండేది.



అందుకే దానిని కొనసాగించేలా కొత్త నిబంధనను ఇందులో చేర్చాం." అని ఆర్థిక మంత్రి అన్నారు. 2026 జనవరి 31 నాటికి వైకల్యంతో సాయుధ దళాల సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది సంఖ్య 1,47,263గా ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. వైకల్యం కారణంగా సర్వీస్ తొలగించి పింఛను పొందుతున్న సాయుధ దళాల సిబ్బంది 89,598 మంది అని ఆమె వివరించారు. సాయుధ దళాల్లో సేవలు అందిస్తున్న సిబ్బందికి ఏటా వైద్యపరమైన అర్హత పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందులో వ్యాధులు, వైకల్యాలు, గాయాలు, వైద్యపరమైన సమస్యలు ఉన్న సిబ్బందిని గుర్తిస్తారని చెప్పారు. ఆ తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా వర్గీకరిస్తారని వివరించారు. ఈ వార్షిక వైద్య పరీక్షల్లో సాధారణ శారీరక, వ్యవస్థాగత పరీక్షతో పాటు అనేక ఇతర పరీక్షలు కూడా ఉంటాయన్నారు. ఈ పరీక్షలు ఆయా సర్వీసులో, అధికారి పాత్ర ఆధారంగా వేర్వేరుగా ఉంటాయని ఆమె చెప్పారు. "శాశ్వత వైద్య వర్గీకరణలో ఉన్న సిబ్బంది, ఒకవేళ సైనిక విధుల నిర్వహణకు అనర్హులుగా తేలితే 'ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డు' ద్వారా వైద్యపరమైన కారణాలతో సేవ నుంచి తొలగిస్తారు. ఈ ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డులు +మీ-2023 నిబంధనలకు అనుగుణంగా సదరు వ్యక్తుల్లోని వైకల్య స్థాయిని అంచనా వేస్తాయి. ఆ వైకల్యానికి సంబంధించిన అర్హతలను జు=-2023, +మీ-2023 ప్రకారం సంబంధిత సర్వీస్ ప్రధాన కార్యాలయాలు నిర్ణయిస్తాయి." అని ఆమె తెలిపారు. వైద్య బోర్డులు కేవలం సదరు వ్యక్తి వైద్య పరిస్థితిని, చికిత్సకు అవసరమైన వివిధ ఉద్యోగపరమైన పరిమితులను మాత్రమే నిర్దేశిస్తాయని మంత్రి చెప్పారు.

## ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

# అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

### మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. యుద్ధం వల్ల ప్రజలు ఎదుర్కొంటోన్న ప్రజల సమస్యలను సత్వర పరిష్కారంపై సీఎం చర్చించి ఆదేశాలిచ్చినట్లు వివరించారు. కేంద్ర ఆయిల్ కంపెనీలు, ప్రైవేటు గ్యాస్ సరఫరాదారులతోనూ సీఎం చర్చించారని వెల్లడించారు. గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు : గ్యాస్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, గ్యాస్ కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన పలు చర్యలపై సీఎం దిశానిర్దేశం చేసినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 9981 హెక్టార్లలో వ్యవసాయ, 1388 హెక్టార్లలో హార్టీకల్చర్ పంటలకు నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేయగా ఈనెల 31 లోపు కలెక్టర్ల ద్వారా పంట నష్టం వివరాలన్నీ సమగ్రంగా ప్రభుత్వానికి చేరాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ తో మెరుగైన సేవలు : మొక్క జొన్న



రైతులకు గిట్టుబాటు ధర కల్పన కోసం చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే కేంద్రం నుంచి నష్ట పరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు మంత్రి వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ ను ఎక్కువగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. "యుద్ధం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాం. ఆయిల్ కంపెనీలు, గ్యాస్ సరఫరాదారులతో సీఎం చర్చించారు. గ్యాస్ ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. గ్యాస్ కొరత అధిగమించేందుకు సీఎం సూచనలు చేశారు. ఇండక్షన్ స్టవ్‌లు వినియోగించాలని సీఎం సూచించారు. ప్రజలు పైప్డ్ గ్యాస్‌కు మారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కంగారుపడాల్సిన పనిలేదు, అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం. సుమారు 15 వేల మంది రైతులు నష్టపోయారు. సుమారు 11,500 హెక్టార్లలో పంటనష్టం జరిగింది. ఈనెల 31లోపు పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించాం. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లకోసం 10 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇళ్లు పొందేందుకు 6.5లక్షల మందికి అర్హత ఉన్నట్లు గుర్తించాం. ఇంటి నిర్మాణ యూనిట్ కాస్ట్ పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2.39 లక్షలుగా నిర్ణయించాం.

## తమిళనాడులో డీఎంకే కూటమికి 180 సీట్లు- అన్నాడీఎంకే అలయెన్స్ 54 స్థానాలకే పరిమితం

**త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు- ముమ్మరంగా డీఎంకే, అన్నాడీఎంకే కూటములు, టీవీకే ప్రచారం- ఈ క్రమంలో విపక్ష అన్నాడీఎంకే కూటమికి షాక్ ఇచ్చిన 'అగ్ని న్యూస్ సర్వీస్' సర్వే- డీఎంకేదే అధికారమని అంచనా**

త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమి ప్రభంజనం సృష్టించనుందని చెన్నై కేంద్రంగా పనిచేసే 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ పేర్కొంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 44.9శాతం ఓట్లను సాధిస్తుందని పేర్కొంది. రాష్ట్రంలోని మొత్తం 234 నియోజకవర్గాల్లో 180 స్థానాలను అధికార కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. విపక్ష అన్నాడీఎంకే కూటమికి మరోసారి ఎదురుదెబ్బ తగలనుందని సర్వే సంస్థ వెల్లడించింది. ఈ కూటమి 38.5శాతం ఓట్లను సాధించి, 54 సీట్లకే పరిమితమయ్యే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది.

### అన్నాడీఎంకేకి షాక్!

అన్నాడీఎంకే కూటమికి ఈ ఎన్నికల్లో చెన్నై రీజియన్‌లో ఎదురుదెబ్బ తగలనున్నట్లు 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ అంచనా వేసింది. ఆ ప్రాంతంలో ఒక్క సీటు కూడా అన్నాడీఎంకే కూటమి గెలవదని పేర్కొంది. మధ్య తమిళనాడు ప్రాంతంలో పళనిస్వామి నేతృత్వంలో కూటమి కేవలం 2 సీట్లు మాత్రమే దక్కించుకుంటుందని వెల్లడించింది. దీంతో అన్నాడీఎంకే కూటమి మరోసారి భారీ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

### టీవీకే ప్రభావం అంతంతమాత్రమే!

సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అంతంతమాత్రమే ప్రభావితం చూపిస్తుందని సర్వే సంస్థ 'అగ్ని న్యూస్ సర్వీస్' అంచనా వేసింది. 9.7శాతం ఓట్లను టీవీకే సాధిస్తుందని వెల్లడించింది. అలాగే, సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కచ్చి పార్టీ 4.8శాతం ఓట్ల వాటాను పొందే ఛాన్స్ ఉందని, ఇతర పార్టీలు కలిపి 2.1శాతం ఓట్లను దక్కించుకుంటాయని సర్వే సంస్థ పేర్కొంది. రాబోయే ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్, నామ్ తమిళర్ కచ్చి పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ ఇద్దరూ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని అంచనా వేసింది.

### అన్ని ప్రాంతాల్లో డీఎంకే హవా

తమిళనాడులోని అన్ని ప్రాంతాల్లోనూ డీఎంకే కూటమి హవా వీస్తుందని సర్వే సంస్థ పేర్కొంది. దక్షిణ తమిళనాడులో 58 నియోజకవర్గాలకుగానూ డీఎంకే కూటమి 42, మిగతా 16 స్థానాల్లో అన్నాడీఎంకే కూటమి జోరు కనబరుస్తున్నట్లు వెల్లడించింది. మధ్య తమిళనాడులోని 37 నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి హవా 35 చోట్ల కనిపిస్తుండగా, అన్నాడీఎంకే కూటమి కేవలం రెండు స్థానాల్లోనే దూకుడు ప్రదర్శిస్తోందని పేర్కొంది. పశ్చిమ తమిళనాడులోని 50 నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి 32, అన్నాడీఎంకే అలయెన్స్ 18 స్థానాల్లో ముందంజలో ఉన్నాయని స్పష్టం చేసింది. ఉత్తర తమిళనాడులో డీఎంకే కూటమి 35, అన్నాడీఎంకే కూటమి 17 స్థానాల్లో ఆధిక్యం కనబర్చుతున్నట్లు పేర్కొంది. అలాగే చెన్నై రీజియన్‌లో డీఎంకే కూటమి హవా నడుస్తుందని అంచనా వేసింది.

'టీవీకే నాయకులు కల్పిత ప్రపంచంలో విహరిస్తున్నారు'

తమ సంస్థ సర్వే అంచనాలపై చెన్నై ప్రెస్ క్లబ్‌లో అగ్ని న్యూస్ సర్వీసెస్ సీఈఓ ఆర్. సురేశ్ కుమార్ మాట్లాడారు. టీవీకే నాయకులు



ఒక కల్పిత ప్రపంచంలో విహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. పెరంబూరు నియోజకవర్గంలో విజయ్ ఓటమి పాలవుతారని అన్నారు. ఆయన పోటీ చేసిన రెండో స్థానంలో విజయం సాధిస్తారని అంచనా వేశారు. అలాగే, నామ్ తమిళర్ కట్చి ప్రధాన సమన్వయకర్త సీమాన్ కారైకుడి నియోజకవర్గంలో ఓడిపోతారని వెల్లడించారు.

### 'మహిళా ఓటర్ల మద్దతు డీఎంకే కూటమికే'

"డీఎంకే పాలన పట్ల మహిళలు సంతృప్తిగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో 60 శాతానికి పైగా మహిళా ఓటర్లు డీఎంకే కూటమికి మద్దతు తెలిపే అవకాశం ఉంది. మహిళల కోసం డీఎంకే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎన్నికల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. 49 శాతం మంది మహిళలు తమిళనాడును ఒక సురక్షితమైన రాష్ట్రంగా భావిస్తున్నారు. కలైంగర్ పథకం కింద డీఎంకే సర్కార్ మహిళకు ఇచ్చిన రూ.5,000 ఆర్థిక సహాయం ఎన్నికల్లో ప్రభావం చూపుతుంది" అని ఆర్.సురేశ్ కుమార్ తెలిపారు. కాగా, 234 స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే కూటమి, అన్నాడీఎంకే కూటమి, టీవీకే మధ్యే ఉండే అవకాశం ఉంది.

# ఏకశిలా పురుషుల పొదుపు సంఘం బీమా నగదు అందజేత



**విజేత:సంగెం :** సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘం లోని సభ్యులు గా ఉన్న. కడుదూరి సంజీవ ఇటీవల మరణించినారు.వారి భార్య నామినిగా ఉన్న కర్దూరి అరుణ .అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు ఒక్కటి క్లైమ్, రెండు క్లైమ్, బోనస్, పొదుపులు కలిపి మొత్తం ఇన్సూరెన్స్ రూపాయల 83 661/- రూపాయలు.సంఘ కార్యాలయంలో. సోమవారం రోజున.ఆర్థిక చేయూత డబ్బులు. మృతుని కుటుంబానికి అధ్యక్షులు కాగితాల జగన్నాచారి అందజేస్తూ గ్రామాల్లో పొదుపు సంఘాలు ఏర్పాటు కుటుంబ ఆర్థిక అవసరాల కోసం ఎంతో ఉపయోగపడతాయి కావున పొదుపు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థిక సహాయ సహకారాలు తీర్చుకునేందుకు ఉపయోగపడే విధంగా అందించడం జరుగుతుంది. గ్రామంలో 18 సంవత్సరా లు నిండిన ప్రతి సభ్యులు కొత్తగా సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరుచున్నాము..ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాగితాల జగన్నాథచారి, ఉపాధ్యక్షులు చిర్ర.మొగిలి డైరెక్టర్లు , చింతాకుల సురేందర్. మాడిశెట్టి వీరస్వామి చిర్ర స్వరాజ్ రావుల శ్రీనివాస రావుల రమేష్ మాజపత్రి వీరభద్రయ్య.చిర్ర సంపత్ .చిర్ర రాజు .మెట్టిపల్లి బాబు. .సంఘ గణకుడు. కూచన కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్తులతో బీజేపీ ఉద్యమాన్ని ఆపలేరు

బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప




**విజేత కృష్ణ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 6 గ్యారంటీ లు 420 హామీలు ఇచ్చి విస్మరించిన సందర్బంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ రాంచంద్రర్ రావు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చిన సందర్బంగా ఆ కార్యక్రమనికి వెళ్ళానియకుండా అర్ధరాత్రి ఇండ్లకు వెళ్లి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరదీక్షిత్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్, మజ్జిగ సురేష్,మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు జి శ్రీనివాస్ లును, జెగ్గిలి ఉసెనప్ప, మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప లను క్రిష్ణ పోలీస్టేషన్ ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది అని ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ నిరంకుశ పాలనకు అడ్డం పడుతుందని ఎన్ని అరెస్ట్ లు చేసిన ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీజేపీ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని బీజేపీ నాయకులు తెలిపారుద

# కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ఖండిస్తున్నాము

బి కొండయ్య




**విజేత కృష్ణ :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లకముందే, పార్టీ ఆదేశాల ప్రకారం సిద్ధమవుతున్న నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నిసార్లైనా అరెస్టులకు సిద్ధం అని ప్రజల కోసం మాపై ఎన్ని కేసులు పెట్టినా వాటిని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలకు అండగా నిలవడమే బీజేపీ లక్ష్యం అని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా "ఆరు గ్యారెంటీలు" అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు సరైన పరిపాలన అందించడంలో విఫలమైన ఈ చేతగాని ప్రభుత్వం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని అన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, పోలీస్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేయబడిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, కర్నె స్వామి, బాల్చేడ్ మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ రాశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ పీకే నరసింహ, కౌన్సిలర్ కృష్ణ, టైలర్ నరేందర్, బ్యాటరీ రాజు, లక్ష్మీపతి, అశోక్ తదితరులు ఉన్నారు. ఈ అక్రమ అరెస్టులపై మక్తల్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడుతూ, ఇలాంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు

# ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

సర్పంచ్ శాంతి కిషన్



**విజేత బయ్యారం :** బయ్యారం గ్రామపంచాయితీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపును ప్రారంభించారు.సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించడం జరిగింది.హెల్త్ క్యాంపును ప్రభుత్వం99రోజుల ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక లో భాగంగా బయ్యారం గ్రామంలోని ప్రజలు,మండలంలోని ఏజెన్సీ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులని పంపిణి చేయడం జరిగింది.6రకాల జబ్బులకు సంబందించిన డాక్టర్లు వైద్య సేవలని అందించారు.హెల్త్ క్యాంపులో పాల్గొన్న వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,రంజిత్,బయ్యారం మండల వైద్య అధికారి,డా,విజయ్ కుమార్,ఫార్మాసిస్ట్ రామనర్సయ్య,జయరామ్,మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వయిజర్ గుగులోత్ కిషన్ నాయక్,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,బయ్యారం మండలం మహిళ ప్రధానకార్యదర్శి మండా రేణుక,ఆకునూరు సూర్యానారాయణ,కంకటి నారాయణ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రైతుల పంటలు ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు

రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

యూరియా యాప్ లో కాకుండా షాపులో అందుబాటులో ఉండే విధంగా చూడాలి

బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పరిధిలోని ధరూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కోస్నం వేణుగోపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరికి ధరూర్ మండల కేంద్రంలో జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ధారూర్ మండలంలోని ఆయా గ్రామాలలో సుమారు 5 వేల ఎకరాల భూమిలో జొన్న మొక్కజొన్నను రైతులు పండించారని తెలిపారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. యూరియా యాప్ లో కాకుండా షాపులో అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ధారూర్ మండలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి రాములు, అవుసు పల్లి అంజయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆఫీస్, యువ నాయకుడు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో 6 గ్యారెంటీనా ఊసే లేదు

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం తప్ప మిగితవి నెరవేర్చలేదు

ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంటు పోయిన పట్టించుకున్న వారే లేరు

బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** బడ్జెట్ లో 6 గ్యారంటీల ఊసే లేదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్ అన్నారు. సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ హయాంలో రెండు పంటలకు రైతుబంధు ఇచ్చేవారని కొనియాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రజలను మోసం చేస్తూ రైతు భరోసా సమయానికి వేయడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు తో పాటు, స్థలం కూడా కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పుతుందని ఘాటుగా స్పందించారు.6 గ్యారంటీలతో పాటు 420 హామీల ఊసే లేదని అన్నారు. సీఎం, స్పీకర్ వికారాబాద్ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారి చెవిలో పువ్వు పెట్టినట్లు ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో మూడు పంటలకు ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఎగవేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతు భీమా ఊసే లేదని తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంటు లేక రోగులు నానా అవస్థలు పడే పరిస్థితి దాపురించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మోసాలను ప్రజలు అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ వేణుగోపాల్,బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, యువ నాయకులు సుభాన్ రెడ్డి, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి సమాజానికి ప్రమాదం

జర్నలిస్టులపై దాడికి పాల్పడినవారిని రిమాండ్ చెయ్యాలి

చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎం.జే.ఎఫ్ నాయకులు

రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసుల జాప్యం

జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ కుమార్ ఆశిగారి.



**విజేత చేవెళ్ల :** షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఎంజేఎఫ్ ( మాదిగ జర్నలిస్ట్ ఫోరం ) చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి జర్నలిస్టులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే కలం సైనికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇదే కోణంలో షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 20 రోజులు కావస్తున్న నిందితులను రిమాండ్ చెయ్యకుండా రాజకీయనాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. అధికారులు కేసు పురోగతిలో కాలయాపన చేస్తుందటంతో నిందితులు సాక్షులను, ఆధారలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండ విధినిర్వహణలో ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. కానీ అదేస్థాయిలో వారు ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిగ్గు తేల్చే నిజాలను ప్రజల ముందుంచుతారు. అలాంటి జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు, అపహరణ, హత్యలు లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని, ఇలాంటి దాడులను ప్రతి ఒక జర్నలిస్టు ఖండించి, మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో. కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచాలి

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్..



**విజేత:మొగుళ్లపల్లి :** రాష్ట్ర వ్యాప్తంగాఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పించి వారి అభివృద్ధి చెందుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 24 వరకు ఉన్న గడువును డా. బి. ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు పొడిగించాలని మరియు వ్యాపారానికి సంబంధించిన యూనిట్లను కూడా ప్రవేశపెట్టి ఎక్కువ యూనిట్లను పెంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ఆయన కోరారు. సోమవారం రోజున ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచుతూ అదనంగా వ్యాపారానికి సంబంధించినవి యూనిట్లను పెంచాలని కోరారు అనంతరం మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 17నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు కానీ రెండు రోజులు సెలవులు ఉండటం వల్ల సర్టిఫికెట్లు కులం ఆదాయం అందక ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకోవాలని అందుకు భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించాలని అన్నారు. అలాగే ఎస్సీ కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ జనాభా ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎక్కువ యూనిట్లను అందించాలని అన్నారు. వారు దరఖాస్తు చేయడానికి కులము ఆదాయం సర్టిఫికెట్లు తప్పనిసరి కాబట్టి రెండు రోజులు సెలవులు ఉండడం వలన రెవెన్యూ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు అందక చాలామంది కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేయలేకపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జిల్లా కలెక్టర్ ఆలోచన చేసి గడువును పెంచాలని కోరారు.

# ఇటుక బట్టీలను సిజ్ చేయాలి.

మణుగూరు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ) కి తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాల వినతిపత్రం.



**విజేత,, పినపాక :** అశ్వపురం మండల పరిధిలోని అక్రమ అటవీ కలప ఉపయోగిస్తూ నిర్వహిస్తున్న సుమారు 70 ఇటుక బట్టిలను అటవీ చట్టాల ఉల్లంఘన క్రింద వెంటనే సీజ్ చేయాలని సోమవారం మణుగూరు అటవీ డివిజనల్ అధికారికి వినతిపత్రం ఇచ్చిన తుడుందెబ్బ , ఆదివాసీ సంఘాలు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్లేం కోటి, ఆదివాసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పేర్కొంటూ ఆశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేలల్లో సీతారాంపురం, గొందిగూడెం, తుమ్మల చెరువు , జగ్గారం తదితర గ్రామాల్లో అటవీ కలపను ఉపయోగిస్తూ ఇటుక బట్టిలను నిర్వహిస్తున్నారు. వీటి వల్ల కోట్లాది రూపాయల అటవీ కలపను తరలిస్తున్నారు. అటవీ హద్దుల పరిధిలో కూడా ఇటుక బట్టిలను నిర్వహిస్తూ న్నారు. పై ఇటుకబట్టిలన్నింటికి అటవీ కలపను అక్రమంగా తరలిస్తున్నందుకు వాటిని సీజ్ సీజ్ చేయాలని ఎఫ్ డి ఓ ని కోరడం జరిగింది. ఎఫ్ డి ఓ అక్రమ కలప రవాణాను నివారిస్తు అటవీ హద్దుల్లో ఉన్న ఇటుక బట్టిలను సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోతాటి మధు,తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగుమ్మడి రామ్ కుమార్భద్రాద్రి కొత్తగూడెం తుడుందెబ్బ నాయకులుపాయం సూరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.



**విజేత, చేవెళ్ల :** సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, 95వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సు లో ఉరికంబాన్ని ముద్దాడి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వీరుడు భగత్సింగ్ అని అన్నారు భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం దారుణంగా ఉరితీసిందని వారు మరణించిన అనంతరం యువతరం పెద్ద ఎత్తున బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు ఈ దేశంలోని పేదల బడుగు బలహీనవర్గాల కోసం భగత్ సింగ్ సుగుదేవ్ రాజ గురులు ప్రాణాలు అర్పించారని అన్నారు తాను కలలు కన్నా స్వాతంత్రానికి విరుద్ధంగా ప్రస్తుత సమాజంలో పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ధనికులు వందల వేల కోట్లకు పడగలెత్తారని అన్నారు నాణ్యమైన విద్య వైద్యం దొరకక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని డబ్బులు ఉంటే తప్ప పేదలు చదువుకునే పరిస్థితి లేదని విద్య వైద్యం అంగడిలో సరుకుగా మారిందని అన్నారు భగత్ సింగ్ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం ఇది కాదు అని అన్నారు పేదవాడికి ఉచిత విద్య ,వైద్యం అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ అధ్యక్ష కార్యదర్శులు, ఇర్ఫాన్ ,చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు,రిశ్వంత్,చరణ్ గౌడ్, డివిజన్ నాయకులు,విష్ణు కుమార్,నితీష్,నిఖిల్,అక్షయ్, నవీన్ ,లోకేష్,వివేకానంద, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు...



**విజేత,తరిగొప్పుల :** చలివేంద్రం ఏర్పాటుతో బాటసారులు, ప్రయాణికుల దహార్తి తీరుతుందన బాపిస్టు సంఘ కాపరి సామెల్ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ చిన్నారావు అన్నారు. వేసవి కాలం నేపథ్యంలో మండలకేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణంలోదామెర మార్టిన్ పీటర్ ఆగస్టీన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దామెర థామస్, మైఖేల్,యాటెల్లి ఉప్పలయ్య.కానిస్టేబుల్ ప్రదీప్, ఏఎన్ఎం వసంతరాణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాల్సిందే

బడ్జెట్లో వివక్షత చూపించి అవమానించారు

కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కారు

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి :** అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి గద్దెనెక్కిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై అన్ని రంగాల్లో వివక్షత చూపిస్తూ నయవంచనకు గురి చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్, ఈసారి ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్లో కూడా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. బీసీల సంక్షేమానికి 2 వేల కోట్లు కేటాయించాలని, చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించడం కోసం 10 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని తాము డిమాండ్ చేస్తూనే వస్తున్నామన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బీసీలకు బడ్జెట్లో బిక్షగా కాకుండా..ఒక హక్కుగా దక్కాలంటే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా బీసీలకు కూడా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తీసుకురావడానికి తక్షణమే అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.12,500 కోట్లు కేటాయించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయానికి గురిచేసిందన్నారు. జనాభాలో 60 శాతం ఉండి, తమ చెమటతో రాష్ట్ర ఖజానాను పెంచే బీసీలకు కేవలం 3.85 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించడం దేనికి నిదర్శనమన్నారు. ఈ బడ్జెట్ తో 60 శాతం ఉన్న బీసీలు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాజానికి వివరించాలన్నారు. అలాగే బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా బీసీలను నమ్మించి నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ తెలంగాణలో చేపట్టిన జోడోయాత్రలో భాగంగా జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి దక్కాలనే సూత్రం రాష్ట్రంలో అమలు కావడం లేదని, తాము అధికారంలోకి వస్తే జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన రాహుల్ గాంధీ హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వం మూడవసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.85 శాతం మాత్రమే అతి తక్కువ నిధులను కేటాయించినందుకు సిగ్గుపడాలన్నారు. బీసీలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్క లేకుండా పోయిందని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బహుజన సమాజమంతా ఏకమై అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలను కాలగర్భంలో కలిపాలని, బీసీ జెండా ఎజెండాతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆదాయం పెరుగుతుంది

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్

వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మ బాయ్ నర్సింగ్ రావు



**విజేత గజ్వేల్ :** పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ వెటర్నరీ దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ పాడి రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ, పశుసంవర్ధక రంగం బలోపేతం కావడమే కాకుండా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాడి పశువుల ఆరోగ్యం బాగున్నప్పుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని, పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు పశు సంవర్ధక రంగ పురోగతికి కూడా మున్సిపాలిటీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగ్, కౌన్సిలర్ కాముని మురళి, వెటర్నరీ దవాఖాన సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో సందడి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.

రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేళ ఘనంగా సన్మానం

నియోజకవర్గ అభివృద్ధిలో శంకరన్న ముద్ర

సర్పంచ్ కమ్మి కృష్ణ



**విజేత,షాద్నగర్ :** రాష్ట్ర రాజధానిలోని గాంధీ భవన్‌లో సోమవారం కోలాహలం నెలకొంది. షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇందులో భాగంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఎమ్మెల్యేను కలిసి ఘనంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ ఎమ్మెల్యే శంకర్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వీర్లపల్లి శంకర్ ఈ పదవి దక్కడం హర్షణీయమన్నారు. "శంకరన్న నాయకత్వంలో షాద్‌నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడు రాష్ట్రస్థాయిలో బీసీల సంక్షేమం కోసం ఆయన మరిన్ని సేవలు అందిస్తారని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. అభినందనలు తెలిపిన సర్పంచ్ కొమ్ము కృష్ణ మరియు ఇతర నాయకులకు ఎమ్మెల్యే శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజాయుత సమస్యలపై పోరాటానికి సంకెళ్లా?

ఇలా అరెస్టులు చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాయడమే...

అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే అవమానం....

బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి



**విజేత:మొగుళ్ళపల్లి :** ఇచ్చిన హామీలను నెరవేర్చి అమలు పరచకపోతే ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళమెత్తి, ప్రజల తరఫున ఉద్యమాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడికక్కడే రాత్రుళ్లు అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికే అవమానమని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతదేశ స్వాతంత్రం కూడా బ్రిటిష్ వారిపై శాంతియుతంగా పోరాటాలు, నిరసనలు, నిరాహార దీక్షల వల్లే బ్రిటిష్ దాస్య శృంఖలాల నుండి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని గుర్తు ఎరగాలని, అందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీల గురించి అడిగితే, నిరసన కార్యక్రమాలు చేపడితే అరెస్టులు, సంకెళ్లు, ఇళ్లలోనే ముందస్తు అరెస్టులు ఇది ప్రజాస్వామ్యానికే అవమానం అన్యాయమని మల్లారెడ్డి మండిపడ్డారు. నేడు భారతీయ జనతా పార్టీ చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా అసెంబ్లీకి చేరి సమస్యల పరిష్కారాలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గళమెత్తిన రాజకీయ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ రాత్రుళ్లు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇకముందు ఇలాంటి అప్రజాస్వామ్య ధోరణి విడనాడి, ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి, ప్రజల కష్ట నష్టాలను దూరం చేసి, పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అరెస్టులు రాజ్యాంగ బద్ధంగా ప్రజల హక్కులను కాలరాయడమే అవుతుందని , ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై నమ్మకం ఉందా..? లేదా..? లేకుంటే రాజ్యాంగ తరగతులు నిర్వహించి రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించి ఇకముందు ముందస్తు అరెస్టులు కాకుండా సమస్యలపై స్పందించి హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 55 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల అసెంబ్లీ ముట్టడి

అరెస్టు చేసిన పోలీసులు







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపు మేరకు సోమవారం బిజెపి పార్టీ నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాంగ్రెస్ పాలన వైఫల్యాలకు నిరసనగా అసెంబ్లీ ముట్టడి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని బిజెపి శ్రేణులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ రెండో గేటు ఎక్కే ప్రయత్నం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ బిజెపి శ్రేణుల నిరసనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసాయి. గొరిల్లా వ్యూహాన్ని అమలు చేసిన బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, నలువైపుల నుంచి దూసుకొచ్చి అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. పాలనలో ఘోర వైఫల్యం చెందిన రేవంత్ సర్కార్ను రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా దించుతామని బిజెపి మహిళా నాయకులు, ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖాన

గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం.

ఎన్ హెచ్ ఎం నిధులు రూ.20 లక్షలతో పల్లె దవాఖాన భవనానికి భూమి పూజ.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రజల అందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన అవసరామని రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జిల్లా మెడికల్ హెల్త్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం నిధులనుండి రూ.20 లక్షల రూపాయలతో పల్లె దవాఖానకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజలందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన లు అవసరమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రథమ చికిత్స కోసం పల్లె దవాఖాన ఆసుపత్రిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోదల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రావుల ప్రవీణ్ కుమార్, కంటే హారిక లింగం, అచ్చన శ్రీకాంత్, డొంకని మహేందర్ గౌడ్, అచ్చన మణెమ్మ బీరప్ప, సార్ల అంజయ్య, బుయ్య రాధిక సుధాకర్ గౌడ్, పాశం నర్సింహా గౌడ్, జిల్కపెల్లి అంజలి సందీప్ రెడ్డి, ఏర్పుల అర్జున్, మొలుగు అనిత సంజీవ, చిన్నెల్లి శిరీష లింగం, దొండ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు మైలారం యాదయ్య, పలపు రఘు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ను బలోపేతం చేయండి..

సిపిఐ (ఎం ఎల్ ) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ను బలోపేతం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం నుంచి సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ లో 10 కుటుంబాలు శ్రీకాంత్, బంధు క్రాంతి, బుర్ర స్వాతి, బంధు సుజాత, కిష్టయ్య, వెంకటేష్, కుమార్ తదితరులు చేరారు. వారికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చారిత్రక నేపథ్యం ఉన్న భూపాలపల్లి గడ్డపై సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ విస్తరింపజేయాలని, విప్లవోద్యమ వారసత్వాన్ని నిలబెట్టాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా లిబరేషన్ విస్తరిస్తుందని పార్లమెంట్ లోను ప్రజాక్షేత్రంలోనూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. దేశంలో ఫాసిస్టు శక్తుల ప్రమాదం పెరిగిపోయిందని, ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఎస్ ఐ ఆర్ పేరుతో ప్రజల ఓటు హక్కును హరిస్తుందని, ప్రజలపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తుందని తెలిపారు. ప్రస్తుతం జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పోటీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా ఉందని రేవంత్ రెడ్డి సర్కార్ అంకెల గారడీ చేసిందని విమర్శించారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బీజేపీ ఘన నివాళులు



**విజేత చేవెళ్ల :** భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం అని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు, సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసి భగత్ సింగ్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజం కోసం ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మధుకర్ రెడ్డి, గణేశ్, జైసింహా రెడ్డి, హర్షిత్, రాకేష్, రాఘవేంద్ర చారి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మొట్లపల్లి జడ్.పి.హెచ్ ఎస్ పారశాలలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి. ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపినీ చేశారు, వారు మాట్లాడుతూ వేసవికాలం దృశ్య విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు వారి దాహం తీర్చేందుకు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్పర్సన్ స్వరూప,ఉప సర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి, రికార్డు అసిస్టెంట్ రవి, ప్రసాద్,సిట్టింగ్ స్వాడ్ నేతాజీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**విజేత,రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. స్థానిక దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో విగ్రహ నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేసి ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు శివాజీ మహారాజ్ అని, యువత శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు నాయక్, వాడు సభ్యులు పాటు అధికారులు యువజన సంఘాల నాయకులు దుర్గ మాత యూత్ అధ్యక్షుడు చాకలి శ్యామ్, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, శ్యామ్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, కొప్పుల హనుమాన్లు,బిక్షపతి, శ్రీశైలం, సత్యపాల్ నాగరాజు, రమేష్ చారి,పాల్గొన్నారు

# ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు.



**విజేత ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి  జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో అధికారులు పోలీసులు అప్రమత్తమయ్యారు కోర్టు భవనంలో బాంబు అమ్మర్చినట్లు తెలియజేస్తూ  అగంతకులు ఈమెయిల్ ద్వారా హెచ్చరిక పంపినట్లు సమాచారం ఈ సందేశం అందుకున్న వెంటనే కోర్టు అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే కోర్టు ప్రాగణానికి చేరుకుని భద్రత చర్యలు చేశారు  కోర్టు భవనంలో ఉన్న జడ్జి మరియు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కేసుల కోసం వచ్చిన కాక్షిదారులను వెంటనే బయటకు తరలించి సురక్షిత ప్రాంతాలకు పంపించారు  ప్రజల  భద్రత దృష్ట్యా కోర్టు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించి ఎవరిని లోపలికి అనుమతించడం లేదు ఈ ఘటనతో కోర్టు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆందోళన కరుణ వాతావరణం నెలకొంది పెద్ద సంఖ్యలో పోలీసులు బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వార్డులు రంగంలోకి దిగి కోర్టు భవనం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు ప్రతి మూలను పరిశీలిస్తూ అనుమానస్పద వస్తువుల కోసం గాలించారు  ఆధునిక సాంకేతిక పరికరాలతో కూడిన బాంబు నిర్వీర్య దళం జాగ్రత్తగా తనకి కొనసాగిస్తుంది ఈమెయిల్ పంపిన వ్యక్తులు ఎవరిని విషయంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు విభాగం సహకారంతో మెయిల్ ట్రేసింగ్ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలుస్తుంది ఇది నిజమైన బెదిరింప లేదా ఎవరైనా సరదాగా పంపిన ఫేక్ మెసేజ్  అన్న కోణంలో విచారణ కొనసాగుతుంది కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

### షాద్ నగర్ బిజెపి నేత సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి



**విజేత,షాద్నగర్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగేందుకు వెళుతుంటే బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీనియర్ న్యాయవాది, బిజెపి మాజీ కౌన్సిల్ సభ్యుడు చెంది మహేందర్ రెడ్డి అన్నారు. బిజెపి నాయకుల అరెస్టులపై ఆయన స్పందిస్తూ భారతదేశంలో స్వాతంత్ర సాధన తో మొదలుపెట్టి తెలంగాణ సాధన వరకు ధర్నాలు, ఆందోళనలు, ర్యాలీల ద్వారానే విజయం సాధించామని గుర్తు చేశారు. అలాంటిది ప్రజల తరఫున ఆందోళనకు తరలుతున్న బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సరికాదని అన్నారు. రాజకీయంగా ఇది ప్రజల హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# కంగ్టి లో లిటిల్ స్టార్ పాఠశాల 13వ  వార్షికోత్సవం ఘనంగా



**విజేత, కంగ్టి :** కంగ్టి మండల కేంద్రంలోని లిటిల్ స్టార్ పాఠశాలలో 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, విద్యార్థుల అద్భుత సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. చిన్నారుల నృత్యాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుని సభను సందడి చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, ప్రముఖ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. వారి సమక్షంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా లిటిల్ స్టార్ పాఠశాల నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేస్తోందని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన ద్వారా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పాటలకు అనుగుణంగా చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వేషధారణలో చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సభ్యులు చంద్రకాంత్ గౌడ్, నరేష్ రావు, సుధీర్ కుమార్, అనిల్, ఉపాధ్యాయులు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ వార్షికోత్సవం విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణగా నిలిచింది.

# ఆచంట రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు



**విజేత పోలవరం :** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు సోమవారం ఆచంట రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయ వేద పండితులు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులకు ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని దంపతులకు ఆలయ ఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జేష్ట. రామకృష్ణ, పడమటి. రవి,రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువు నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సాయం



**విజేత నల్లజర్ల :** గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు నిరుపేద విద్యార్థి అయినామాజీ ఎంపిటిసి కోట బాబు అమ్మాయికి చదువు నిమిత్తం మన ఎమ్మెల్యే పిలుపుమేరకు గ్రామ సర్పంచ్ మరియు నల్లజర్ల మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నందమూరి శారదాదేవి గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులువెల్లి సుబ్బారావు  మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుఅయినపూడిరత్నాజీ 50000 రూపాయలు సహాయం చేసారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గౌడ జాతిలో పుట్టిన ఆణిముత్యం..భీమగాని వంశంలో జన్మనెత్తిన కోహినూర్ వజ్రం

### సినీ రంగంలో ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం

### గద్దర్ అవార్డుకు ఎంపికైన భీమగాని సుధాకర్ గౌడ్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీ గ్రామంలో భీమగాని లక్ష్మి-సమ్మయ్య గౌడ్ దంపతులకు జన్మించిన ఆ నలుగురు ఆణిముత్యాలు సమాజ సేవలో పరితపిస్తూ..వంశోద్ధారకులుగా విలువను పెంచుతున్నారు. పుట్టిన ఊరు, కనిపించిన తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువులు, తోటి స్నేహితులు గర్వపడేలా సమాజానికి సేవలు చేస్తున్నారు. ఈ క్రమంలో భీమగాని లక్ష్మి-సమ్మయ్య గౌడ్ దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన భీమగాని సుధాకర్ గౌడ్ సినీ రంగంలో రాణిస్తున్నారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడిగా, నిర్మాతగా ఎంపికైనాడు. శనివారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఉత్తమ గద్దర్ అవార్డును అందుకున్నారు. సినీ రంగంలోనే కాకుండా తన తల్లి అయినటువంటి కీర్తిశేషులు భీమగాని లక్ష్మి పేరు మీద లక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ..పేద విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా 10వ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు నగదు తో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించి, విద్యలో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నారు. అలాగే వరంగల్ నగరంలో ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు. అంతేకాకుండా వరంగల్ నగరంలో బీఈడీ కాలేజీని స్థాపించి ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేస్తున్నారు. ఇలా సమాజానికి సేవలు చేస్తూ..పేద విద్యార్థులను ప్రయోజకులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న గౌడ జాతిలో పుట్టిన ఈ కోహినూర్ వజ్రంకు తోడు తన తమ్ముళ్లయిన భీమగాని యాదగిరి గౌడ్ భీమగాని రామచందర్ గౌడ్, భీమగాని సుధాకర్ గౌడ్ లు సైతం అన్న బాటలోనే సమాజానికి సేవలు చేస్తూ పేరు ప్రఖ్యాతులు గడిస్తున్నారు. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడిగా, నిర్మాతగా ఎంపికైన..గౌడజాతి ఆణిముత్యం భీమ గాని సుధాకర్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోప హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు ఈ సందర్భంగా అభినందించారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాలను తనకి చేసిన జిల్లా కలెక్టర్







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ దీపక్ తివారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును  పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విద్యార్థుల హాజరు, డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.  అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్లు తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా పరీక్ష హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని  సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు  ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావానికి 135 ఫిర్యాదులు

### పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి






**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే  పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.  జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి  సమస్యల పరిష్కారం కొరకు  వచ్చిన వారి ఫిర్యాదులను  పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా  కలెక్టర్ అధికారులను  ఆదేశించారు.  కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను  పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా  జిల్లా కలెక్టర్  మాట్లాడుతూ ప్రజావాణి లో  వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం  అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చే  ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము  డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని  కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి  రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర,వివిధ  శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరై మజ్జిగ  చలివేంద్రం  ప్రారంభించారు.కీర్తిశేషులు  వాగు రాజారావు,మీనాక్షిల కుమారుడు వాగు లక్ష్మణరావు జ్ఞాపకార్థంగా వాగు  రాజేష్  ఆర్థిక  సాయంతో  సోమవారం  ఏర్పాటు చేశారు.అనంతరం చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ వేసవికాలం రావడంతో ఆస్పత్రికి వచ్చే రోగులకు ప్రతి సోమవారం మజ్జిగ పంపిణీ,ప్రతిరోజు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.అలాగే ప్రతినెల 9వ తారీఖున ఆస్పత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి హాస్పటల్ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు శిరీష,లావణ్య,సుప్రియ,రాధా కుమారి,కూటమి శ్రేణులు మామిడి లలిత,రాయుడు చిన్న,బుగత శ్రీను,సామశీతుల గోపి,గొల్లపూడి త్రిమూర్తులు,వాగు బద్రిష్,ఊర నానాజీ,కోరాడ కృష్ణ,ఉదగిరి కామేశ్వరరావు,చలంచర్ల నాగేశ్వరరావు,స్కూల్ చైర్మన్ శ్రీను,నేతి నాగేశ్వరరావు,బూడి సూరిబాబు,ఆస్పత్రి సిబ్బంది ప్రమీల,చక్రవర్తి,వివేకానంద సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవం... అమ్మవారి సంబరం!









### ఘనంగా ముగిసిన శ్రీ బలుసులమ్మ వారి జాతర

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచే తాడేపల్లిగూ డెం పట్టణం గత ఎనిమిది రోజులుగా భక్తి సాగరంలో ఓలలాడింది. పట్టణ ఆరాధ్య దైవం శ్రీ బలుసులమ్మ అమ్మ వారి జాతర మహోత్సవాలు ఆదివారం రాత్రి అంబరాన్నంటే సంబరాల మధ్య అత్యంత వైభవంగా ముగిశాయి. 12 సంవత్సరాల తర్వాత నిర్వహించిన ఈ జాతర మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వయంగా పర్యవేక్షించడంతో జాతర దిగ్విజయంగా పూర్తయింది. ఎమ్మెల్యే నేతృత్వంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజిబాబు కమిటీ సభ్యులు జాతర విజయవంతనికి అహర్నిశలు కృషి చేశారు. ఆయన సంకల్పం మేరకు ఆలయ ప్రాంగణంలో  ఎనిమిది రోజులుగా నిర్వహించిన చండీ హోమాలు, యజ్ఞ యాగాదుల వల్ల పట్టణమంతా ఆధ్యాత్మిక సుగంధం వెదజల్లింది. నిత్యం వేద పండితుల మంత్రోచ్చారణ లతో పట్టణ పరిసరాలు భక్తులలో ఒక కొత్త ఉత్తేజాన్ని నింపాయి. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, భక్తులను అలరించేం దుకు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.?జాతర సందర్భంగా తాడేపల్లిగూడెం జనసముద్రాన్ని తలపించింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నలుమూలల నుండే కాకుండా, సుదూర ప్రాంతాల నుండి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో పట్టణ వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. ఇంటికి వచ్చిన ఆడబిడ్డలు, బంధువు లతో ప్రతి నివాసం కళకళలా డుతూ పండుగ వాతావరణా న్ని ప్రతిబింబించింది. ఈ జాతర కేవలం ఒక భక్తి వేడుకగానే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతాన్నిచ్చింది. వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. పట్టణంలోని వస్త్ర దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడగా, విందు భోజనాల నేపథ్యంలో మాంసం విక్రయాలు భారీగా జరిగాయి. లైటింగ్, డెకరేషన్, మైక్ సెట్టింగ్, షామియానా వంటి రంగాల్లో పనిచేసే వందలాది మంది కార్మికులకు ఈ ఎనిమిది రోజులు చేతినిండా పని దొరికింది. జాతర ప్రాంగణంలో వెలసిన వివిధ రకాల దుకాణాలు, తినుబండారాల స్టాళ్లు, వినోద కార్యక్రమాల ద్వారా చిరు వ్యాపారులు సైతం మంచి ఆదాయాన్ని గడించారు. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో పట్టణం శోభాయమానంగా వెలిగిపోయింది. తాడేపల్లిగూడెం డిఎస్పి విశ్వనాథ్ పర్యవేక్షణలో పట్టణ సీఐ ఆది ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కృపతో పట్టణం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నిండాలని కోరుకుంటూ భక్తులు బరువెక్కిన హృదయాలతో అమ్మవారికి వీడ్కోలు పలికారు.

**అద్భుతంగా అఖండ దీపారాధన**

శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ వారి జాతర మహోత్సవంలో  నిర్వహించిన అఖండ దీపారాధన కార్యక్రమం అద్భుతంగా సాగింది. శాసనసభ్యులు,  ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ దీపోత్సవంలో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి అమ్మవారి ఆలయం వరకు పట్టణ ప్రధాన విధుల్లో ప్రదర్శన సాగింది.

## ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి




**విజేత గజ్వేల్ :** ప్రజా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిపల్లికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా ఆయన సంతాప సభకు హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణలో ఉన్న ప్రతి కళాకారుడు గోసి గొంగడి వేసుకొని ప్రత్యేక రాష్ట్రం వచ్చేదాకా తమ వంతు బాధ్యత నిర్వర్తించారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాంస్కృతిక వారధిని ఏర్పాటు చేసి కొంత మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ వాస్తవంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన ప్రజా కళాకారులను విస్మరించడం తగదని అన్నారు. ప్రస్తుతం కళాకారులు అటు కుటుంబాలను పోషించలేక ఇటు ప్రభుత్వాలు అక్కున చేర్చుకోలేక సతమతమవుతూ ఆత్మహత్యలతో జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని అన్నారు.ప్రజా కళాకారుల ఆట,పాట, మాటలతో సిద్ధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కళాకారులను ఆదుకోవడం ప్రజా ప్రభుత్వం బాధ్యతని వెంటనే గిరిపల్లి గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు నెంటూరు మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎల్లయ్య, కళాకారులు సిద్దులు, ప్రవీణ్, స్వామి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

### అచ్చంపేట గురుకుల పాఠశాలలో

## వంటగ్యాస్ సమస్యను పరిష్కరించాలి

టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా.


SUB-COLLECTOR OFFICE
23 MAR 2026
BANSWADA
Note : copy submitted to Collector
BRSV State Secretary
Cell: 9948943866

**విజేత నిజాంసాగర్ ప్రతినిది :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న వంట గ్యాస్ సమస్యను అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రవాటి సాయిబాబ డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా పాఠశాలకు వంటగ్యాస్ సరఫర లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బంది అవుతుందని అన్నారు గతంలో ఇదే పాఠశాల జుక్కల్ మండల కేంద్రంలో ఉండేదని, అక్కడ వసతులు సరిగా లేకపోవడంతో దాన్ని అచ్చంపేటకు మార్చారని ఆయన గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా ఇండెన్ గ్యాస్ స్థానంలో హెచ్ పి గ్యాస్ సరఫరా చేసిన నిజాంసాగర్ లోని వీరభద్ర ఏజెన్సీ నిర్వాహకుడు ప్రస్తుతం సరఫరా చేయలేనని చేతులెత్తేయడంతో విద్యార్థులకు వంట సమస్య ఏర్పడిందన్నారు. జుక్కల్ ఉన్నపుడు గతంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నుండి హెచ్పి ఏజెన్సీ కి మార్పిడి చేస్తే సరఫరా చేస్తానని చెప్పడంతో పాఠశాల నిర్వాహకులు ఈనెల 18న ఏజెన్సీ మార్పిడి పత్రం తీసుకువచ్చారు. వీరభద్ర ఏజెన్సీ నిర్వాహకుడు మార్పిడి పత్రాన్ని అంగీకరించకపోవడంతో రెంటికి చెడ్డ రేవడిలా సమస్య తయారైందని పాఠశాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ఇండేన్ గ్యాస్ సరఫరా లేక ఇటు హెచ్ పి గ్యాస్ సరఫరా లేక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. గత వారం రోజులుగా పాఠశాలలో వంట గ్యాస్ సమస్య ఉన్నా, వివిధ పత్రికల్లో వార్తలు వచ్చినా, ఉన్నతాధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆయన అధికారుల తీరుపై మండిపడ్డారు. రెండు రోజుల్లో గ్యాస్ కంపెనీలతో మాట్లాడి సమస్యను పరిష్కరించకుంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దళిత బహుజన సంఘ?

## ఆశవర్కర్ల వేతనం 18 వేల కు పెంచాలి


సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీఆర్ టియు ఆధ్వర్యంలో నగరంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మెకు సోమవారం నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవా వర్కర్లు చేస్తున్న న్యాయమైన సమ్మెకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల జీతాలను రూ. 18,000 కు పెంచుతామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ అధికారంలో ఉన్న సమయంలో ఆశా వర్కర్ల జీతాలను 2,200 నుంచి 9,750 వరకు పెంచారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పూర్తిగా విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతి మహిళా దినోత్సవం సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు, భోజనాలతో గౌరవంగా సన్మానం చేసిన విషయాన్ని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆశా వర్కర్లను పట్టించుకునే పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లను సర్వేలు, ఇతర కార్యక్రమాలకు వినియోగించు కుంటూ, వారి శ్రమకు తగిన వేతనం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఆశా వర్కర్ల జీతాలను తక్షణమే 18,000కు పెంచాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆశా వర్కర్లు పిలుపునిచ్చే ప్రతి ఆందోళనలో పాల్గొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ, సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసులు పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసినప్పటికీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, పాలెపు రాజు, దాంపల్లి జ్యోతి, పోల్కం వేణు, సంఘం అనిల్, ఓం సింగ్ నాయక్, నాయిడి రాజన్న, చింత ప్రసన్నారెడ్డి బొబ్బిలి వేణు, బంటు ప్రీతి, కల్వే అర్చన, శశాంక్ రెడ్డి, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, నిమ్మల శ్రావణ్,ఎర్రం సుధీర్, యాదాల నరేష్, మల్క మహేందర్ ఆనంద్ రావు, శంకర్ రెడ్డి, జగన్ రెడ్డి, గడ్డం రాజు, జంగిటి ఆనంద్, దండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతతో పేదలకు కష్టాలు రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం

గ్యాస్ లేక కట్టెల కోసం

తిరగాల్సిన పరిస్థితి దాపురించింది

రైతుబంధు సమయానికి రాక

ప్రస్తుతం వచ్చేవి వడ్డీకే సరిపోతున్నాయి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**విజేత,,పినపాక :** గ్యాస్ సరఫరా సమయానికి అందక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం మరింత పెరిగిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధరలు సాధారణ ప్రజలకు అందని ద్రవ్యంగా మారాయని అన్నారు. ఒకప్పుడు పేదలు కూడా సులభంగా వాడగలిగిన గ్యాస్ ఇప్పుడు భారంగా మారిందని పేర్కొన్నారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సమయానికి సరఫరా కాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరింత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టెల కోసం తిరగాల్సిన పరిస్థితి మళ్లీ వచ్చిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటిని అడ్డుకునేలా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా సబ్సిడీలు పెంచాలని, గ్యాస్ ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై కూడా కనకయ్య తీవ్రంగా స్పందించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చాలా మంది రైతుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేయలేదని ఆరోపించారు. రైతుల పక్షపాతిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంట చేతికి వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రాలను సమయానికి ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు. మధ్యవర్తుల చేతిలో రైతులు దోపిడీకి గురవుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమని అన్నారు. రైతుబంధు పథకం అమలు విషయంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పంట వేసే సమయంలో అందాల్సిన రైతుబంధు సాయం పంట కోత సమయంలో ఇవ్వడం వల్ల రైతులు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. ఇచ్చిన సాయం కూడా వడ్డీలకు సరిపోని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఇంకా రైతుబంధు ఎన్ని ఎకరాలకు ఇస్తారనే విషయంపై కూడా ప్రభుత్వానికి స్పష్టత లేదని కనకయ్య విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు కేవలం ప్రకటనలకే పరిమితమైపోయాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి

విప్లవ వీరుడు భగత్ సింగ్‌కు ఘన నివాళులు



**విజేత చేవెళ్ల :** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకం.ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం మున్సిపల్ పరిధిలో 17 వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కాలనీ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి చైర్మన్ సమత వెంకట్ రెడ్డి , కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.స్వాతంత్ర్య సమరంలో భగత్ సింగ్ చేసిన త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. యువతలో దేశభక్తి, ధైర్యసాహసాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఆయన జీవితం మార్గ దర్శకమని పేర్కొన్నారు. అన్యాయం, అసమానతలపై భగత్ సింగ్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని, యువత ఆయన బాటలో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్, మహేష్, ఫరూక్, మదన్, భోజి రెడ్డి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్‌లో 102 అంబులెన్స్ సేవలపై జిల్లా కోఆర్డినేటర్ తనిఖీ





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 102 అంబులెన్స్ సేవలను జిల్లా కోఆర్డినేటర్ బి. మనోహర్ తనిఖీ చేశారు. జాతర్ల సబ్ సెంటర్‌లో ఏఎన్సీ క్లినిక్ అందుబాటులో ఉండటంతో కొత్తగూడా, చింతకర్ర, అందుగూడా గ్రామాల గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల కోసం బజార్ హత్నూర్ పీహెచ్సీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణీలతో మాట్లాడి సేవలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. అనంతరం డాక్టర్ ఆలేఖ్యతో 102 అంబులెన్స్ సేవలు, వాహన రికార్డులు, పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పైలెట్ బి. నవీన్ కుమార్ సహా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నిబంధనల అమలుపై నిశిత పరిశీలన

కాపీయింగ్ కు ఆస్కారం ఉండకూడదని ఆదేశం





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని మానిక్ భవన్ పాఠశాలతో పాటు నలంద హైస్కూల్ ఎగ్జామ్ సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళు తెరవాలని సూచించారు. ఈ మేరకు నిబంధనలు పాటించారా లేదా అని సి.సి ఫుటేజీల పరిశీలన ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ఎగ్జామ్ హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ నిశిత పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు జె.శంకర్, టి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరి చౌరస్తాలో రోడ్డు ప్రమాదం..

సమయానికి స్పందించిన ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు






**విజేత, హైదరాబాద్ బ్యూరో :** తిరుమలగిరి చౌరస్తాలో సోమవారం తెల్లవారు జామున 4గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అశోక్ లేలాండ్ మినీ ట్రక్ ( టీజీ 08టీ5836), అశోక్ లేలాండ్ మినీ ట్రక్ (టీఎస్ 07డబ్ల్యు 0867) వాహనాలు ఢీ కొన్నాయి. విషయం తెలుసుకున్న తిరుమలగిరి ట్రాఫిక్ ఎసిపి జి.శంకర రాజు, తమ సిబ్బంతితో తిరుమలగిరి ట్రాఫిక్ సిబ్బంది గణపతి, కనకయ్య లతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వాహనాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

### మర్లపాడులో రోడ్ల ఆక్రమణలు

## తీవ్రం ప్రజలకు నిత్య ఇబ్బందులు





**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం: మర్లపాడు గ్రామంలో రోడ్ల ఆక్రమణలు రోజురోజుకు పెరుగుతూ ప్రజలకు తీవ్రఇబ్బందులను కలిగిస్తున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారులపై కొంతమంది దుకాణ యజమానులు అనుమతులు లేకుండా షాపులు ఏర్పాటు చేసి రోడ్లను ఆక్రమించుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్లపైకి దుకాణాలను విస్తరించడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల పూర్తిగా రహదారి వెడల్పు తగ్గిపోవడంతో ట్రాఫిక్ రద్దీ అధికమై, ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రోడ్డు దాటడానికే ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇక ప్రభుత్వ భూములను ఆక్రమించి శాశ్వత నిర్మాణాలకూ పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల మాటల్లో, “రోడ్లపై షాపులు పెట్టడం వల్ల రోజూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా సులభంగా వెళ్లలేని పరిస్థితి ఉంది” అని తెలిపారు. ప్రజలు వెంటనే స్పందించాలని జిల్లా అధికారులను కోరుతున్నారు. రోడ్లను ఆక్రమించిన షాపులను తొలగించి, వ్యాపారులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనువైన ప్రదేశాలకు మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా?**

మర్లపాడులో పెరుగుతున్న ఈ సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ప్రజల భద్రత దృష్ట్యా తక్షణమే సమస్య పరిష్కారం కావాలని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 140 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి

గ్రామ సర్పంచ్ బోడ బద్రు నాయక్



**విజేత మరిపెడ :-** గ్రామపంచాయతీలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి నాలుగు లక్షల రూపాయల నిధులతో మరిపెడ మండలం రూప్ సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల రేఖ్య తండాలో సీసీ రోడ్డు నిర్మాణం గ్రామ సర్పంచ్ బోడ భద్రు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తండాలలోని ప్రతి వార్డులలో రోడ్లు బురద మాయం కాకుండా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూస్తామని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకి చేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దశ్రు నాయక్,ఉప సర్పంచ్ గుగులోతు లింగ నాయక్,వార్డ్ మెంబర్ భారతి,గ్రామ పెద్దలు మంగు,రవి,నరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గొల్లగూడ గురు మందిర వార్షికోత్సవాలు



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలోని శ్రీ సాందీప అచల ఋషి పరిపూర్ణ గురు మందిరం 52వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు, స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో సాగాయి. అనంతరం నిర్వహించిన వైజ్ఞానిక వేదాంత మహాసభలో శ్రీ మదచల గురు పీఠ రాజయోగ శ్రమ సేవా సమాఖ్య తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉపాధ్యక్షులు మద్దుల వెంకటరెడ్డి, పరమానంద పైడిపల్లి జంగమయ్య, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు మఠం రామచంద్ర, ప్రముఖ సాహితీవేత్త భాస్కరయోగి తదితరులు హాజరై ఉపన్యసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గురువుల మార్గదర్శకత్వంలో సత్సంగాలు, ఆధ్యాత్మిక సాధన ద్వారా మనిషి జీవితం సార్థకమవుతుందని అన్నారు. ఆధునిక జీవితంలో మానవ విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో వేదాంత జ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గురుపీఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజంలో సద్భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గొల్లగూడ గురు మందిర వ్యవస్థాపకులు శ్రీ దయానంద నాగుల వెంకటేశం, నిర్వాహకులు శంకర్ గురు ప్రసాద్ ను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచి చెవుల నిర్మల నరసింహులు, ఉప సర్పంచ్ రాజేందర్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## టి పి సి సి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్వర్ణను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు!

కొడకంచి సుదర్శన్ గౌడ్!!



**విజేత,శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని తో కలిసి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు.

## కవితా రెడ్డి ని సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఐఐహెచ్ఎఫ్ డబ్ల్యూ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కవిత రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా డాక్టర్ కవిత రెడ్డి ని రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 369 రెడ్డి సంక్షేమ సంఘం నిజామాబాద్ అధ్యక్షుడు గాదరి సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి అరికెల శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి సలహా దారులు నాగిరెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోనె సాల్మన్ రాజుకు నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలి



**విజేత, గణపురం :** భూపాలపల్లి జిల్లా ప్రొటెస్టెంట్ క్రిస్టియన్ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నేత గోనె సాల్మన్ రాజు కు నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలని జిల్లా పాస్టర్స్, క్రైస్తవ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం భూపాలపల్లి జిల్లాలో జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బలుగూరి సంపత్ రావు నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోనె సాల్మన్ రాజు గత 38 సంవత్సరాలుగా క్రైస్తవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రొటెస్టెంట్ క్రైస్తవ సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, ప్రొటెస్టెంట్ క్రైస్తవులకు ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాస్టర్ ప్రభాకర్, పాస్టర్ సముద్రాల బాబురావు, పాస్టర్ భాస్కర్, పాస్టర్ రత్నం, పాస్టర్ కే రాజయ్య జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఆవరణలో అక్రమ అరెస్టులతో భయపెట్టే ప్రయత్నం









భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడునూతల నిషిధర్ రెడ్డి అరెస్ట్

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా అసెంబ్లీ ఆవరణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిషిధర్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు.భారీగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలతో కలిసి అసెంబ్లీ వైపు దూసుకెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకుని ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇలాంటి చర్యలతో భయపడమని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యకర్తలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దమనకాండకు దిగుతూ ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కుతోందని బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.ఈ ఘటనతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మరింత ఉద్రిక్తంగా మారింది. అరెస్ట్ అయిన వారిలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంద్యాల రాజు శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ, మైలారం సర్పంచ్ తిరుపతి, గోరి కొత్తపల్లి ప్రధాన కార్యదర్శి సుమన్ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గులాబ్ తండాలో అత్యవసర గ్రామసభ, త్రాగునీరు, వేతనాలు, విధి దీపాల పై కీలక నిర్ణయాలు



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని గులాబ్ తండా గ్రామపంచాయతీ లో,అత్యవసర గ్రామసభ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రస్తుత సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయగా, పారిశుధ్య కార్మికుల వేతనాల చెల్లింపులో ఆలస్యం జరుగుతున్న విషయంపై సభ్యులు తీవ్రంగా చర్చించారు. కార్మికులకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు, అధికారులు నిర్ణయించారు. అలాగే ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య తీవ్రంగా మారే అవకాశముండడం తో, గ్రామంలో నీటి సరఫరా మెరుగుపరచడం, అవసరమైతే అదనపు బోర్లు త్రవ్వడం, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం వంటి చర్యలను చేపట్టాలని సూచించారు. గ్రామంలో వీధి దీపాల సమస్యను పరిష్కరించేందుకు విధి దీపాలు ఏర్పాటు, మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఇతర అత్యవసర అంశాలపై కూడా విస్తృతంగా చర్చించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ గ్రామసభలో సర్పంచ్ రాథోడ్ లక్ష్మి బాయి గోవింద్ రావు,ఉప సర్పంచ్ రాథోడ్ జ్ఞాన్ దేవ్, పేసా మొబిలైజర్ తో పాటు, గులాబ్ తండా గ్రామపంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వెలిబుచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము.!

మండల బిజెపి సెక్రెటరీ వినోద్ కుమార్!!



**విజేత, శివంపేట :** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్, రామచందర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకముందే పార్టీ ఆదేశాల ప్రకారం సిద్ధమవుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం పై శివంపేట మండల బిజెపి జనరల్ సెక్రెటరీ నారాయణ గారి వినోద్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నిసార్లైనా అరెస్టులకు సిద్ధం అని ప్రజల కోసం మాపై ఎన్ని కేసులు పెట్టినా వాటిని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. ప్రజలకు అండగా నిలవడమే బిజెపి లక్ష్యం అని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు సరైన పరిపాలన అందించడంలో విఫులమైన ఈ చేతగాని ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజీవైఎం అధ్యక్షుడు భాస్కర్, బూత్ అధ్యక్షుడు గౌడిగూడెం ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## హౌస్‌అరెస్టులతో భయ పెడితే పోరాటం ఆగదు

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి

డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు సోమవారం నిర్వహించనున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హాజరవ్వడానికి సిద్ధమవుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి ని ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఖండనీయమని ఆమె ఘాటుగా విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కులను అణగదొక్కేందుకు ప్రభుత్వం ఇలాంటి అక్రమ చర్యలకు దిగడం దారుణమని ఆమె అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకులను ముందుగానే నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కీర్తి రెడ్డి మండిపడ్డారు.అయితే ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని, రైతులు, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## భూపాలపల్లి లో ఘనంగా భగత్ సింగ్ 95 వర్ధంతి వేడుకలు

ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజు




**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బొడ్డు స్మరణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు హాజరై మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్రూణప్రాయంగా అర్పించినటువంటి భగత్ సింగ్ ను యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. భగత్ సింగ్ దేశంలోని ప్రజల మధ్య అసమానతలు ఉండొద్దని దేశ స్వాతంత్ర కోసం సమ సమాజ స్థాపన కోసం 23 సంవత్సరాలకే ఉరికోయ్యలను సైతం ముద్దాడినటువంటి కామ్రేడ్ భగత్ సింగ్ నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని దేవాలయంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు -- ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.మట్టా దయానంద్







**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ కాలనిలో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులు భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ ప్రాంగణం నిండిపోయి భక్తులతో కళకళలాడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని పెంచుతాయని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాదాలు, భోజనం వితరణ చేయబడింది. భక్తులు ఈ సేవను ప్రశంసిస్తూ నిర్వాహకులను అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, పార్టీ కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మొత్తంగా ఈ వార్షికోత్సవం భక్తి, సేవా భావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. స్థానిక ప్రజలు, భక్తులు ఈ వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం విశేషం.

## వరి పంట నమూనాలను సేకరించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం లోని గౌరి గూడెం, సిద్ధారం, రేజర్ల గ్రామ రైతులు సాగుచేసిన శ్రీ రామ అగ్రి జెనెటిక్స్ కంపెనీకి చెందిన పిఎన్ఆర్- 15048 అను వరి రకం తాలు కంకులు అధిక మొత్తంలో వచ్చాయని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా గ్రామాల రైతులకు సంబంధించిన వరి పంటను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి నమూనాలను సేకరించి త్వరితగతిన నివేదికను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. సుచరితాదేవి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం ,డాక్టర్ టి. పావని కీటక శాస్త్రం కె వి కె పి ఎస్ ఎం ఫణి శ్రీ విస్తరణ శాస్త్రవేత్త కేవీకే వైరా, టి.వేణుమాధవ్ విత్తన ధృవీకరణ అధికారి వరంగల్, మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి కే. ఆశాజ్యోతి మరియు రైతులు పాల్గొన్నారు.

# భద్రాచల రామునికి గజ్వేల్ నుండి కదిలిన గోటి తలంబ్రాలు

కలశాలలతో గోటి తలంబ్రాల భారీ ఊరేగింపు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలో పాల్గొన్న లక్షల మంది

ఈ సారి 300కిలోల తలంబ్రాలు రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్ :** భద్రాచల సీతారాముల కళ్యానానికి ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలు అందిస్తుంది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ.ఈ సంవత్సరం 3క్వింటాల్ల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టింది.సోమవారం నాడు కృష్ణాలయంలో మహిళలందరు కలశాలలో గోటి తలంబ్రాలు నింపి ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించి భద్రాచలం వెళ్తున్న రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం మహిళా భక్తులు మాట్లాడుతూ మేము వెళ్ళలేకున్న మా తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమో అన్నారు. ఇంతటి భాగ్యాన్ని మాకు ప్రతి సంవత్సరం కలగజేయాలని కోరారు.భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు గత కొన్ని నెలల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించి సమూహకంగా కూర్చుండబెట్టి ప్రతి భక్తునిచే రామనామ స్మరణ చేయించి గోటితో వడ్లను 3క్వింటాళ్లకు పైగా ఓలిపించి భద్రాచల కళ్యానానికి అందిస్తున్నామన్నారు. గత సారి 20కిలోలు,150కిలోలు, 250కిలోలు కళ్యానానికి ఇచ్చామని ఈ సంవత్సరం 300కిలోల గోటి తలంబ్రాలు ఇస్తున్నామన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారానికి సంబంధితశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 55 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రజావాణిలో అందిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కోమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్, ఏఎస్పీ చిత్తరంజన్ నుండి కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, బట్‌పల్లి గ్రామంలో షీ టీం ఆధ్వర్యంలో బాలికలు, మహిళలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎస్ఐ సునీత విద్యార్థులకు చట్టాలు, డయల్ 112 వినియోగం, సోషల్ మీడియా జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌పై వివరించారు. సమస్యలు ఎదురైతే 8712670565కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇన్‌చార్జి ఆనంద్ బాబు, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు ఉన్నారు.

# దొంతి గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన!

బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు!!



**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో బాధిత కుటుంబాలకునర్సాపూర్ శాసన సభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దొంతి గ్రామానికి చెందిన జయప్రద తండ్రి లక్ష్మీ నరసయ్య, మరియు చిన్నగారి పెద్ద కృష్ణ తండ్రి రాములు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారికి చెక్కుల రూపాన ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా శివంపేట మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్ మాట్లాడుతూ నీరు పేదలకు ఎంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చే రూపాయలు వారికి ఎంతో గాను ఉపయోగపడతాయని తెలియజేశారు.మరి బాధితుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు స్థానిక ఎమ్మెల్యే కృషి తో ఇప్పియడం జరిగినది అని అన్నారు.మరి దొంతి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. కొదస్ స్వామి , తుడుం రాములు , చాకలి దశరథ, మంగలి శ్రీనివాస్ ,సత్యనారాయణ, భ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కె. హరిత



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్నగర్ మండలం ఈస్గామ్ గ్రామంలోని శాంతినికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించిన కలెక్టర్, విద్యార్థులకు కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను పరిశీలించారు. అక్రమాలకు తావులేకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ప్రోత్సహించారు.

# ఖాకీ కిలాడీ 'అవినీతి' గుట్టురట్టు..

తరిగొప్పుల ఎస్సైపై అంతర్గత విచారణ!

సొంత శాఖలోనే కుట్రలు..

ఏఎస్సైని ఇరికించేందుకు మహిళా కానిస్టేబుల్‌తో పావులు..

డీసీపీ రంగ ప్రవేశంతో అడ్డం తిరిగిన కథ

జిల్లాలో హాట్ టాపిక్ గా ఎస్సై పని తీరు

**విజేత, వరంగల్ బ్యూరో :** రక్షక భట నిలయమే అక్రమాలకు నిలయమైందా? శాంతి భద్రతలను కాపాడాల్సిన అధికారి తన అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి తోటి సిబ్బందిపైనే కుట్రలకు తెరలేపారా? అంటే అవుననే అంటున్నాయి తరిగొప్పుల మండలంలో జరుగుతున్న పరిణామాలు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తరిగొప్పుల ఎస్సై తీరు ఇప్పుడు పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సదరు ఎస్సై పై మండల వ్యాప్తంగా ప్రజలు అసంతృప్తి గా ఉన్నారు. స్టేషన్ కు వచ్చిన బాధితుల దగ్గర నుంచి ముక్కు పిండి వసూలు చేస్తుంది.ఇటీవల 35 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ డంప్ పై జరిగిన దాడి ఉదాహరణగా చెప్పుకోవచ్చు గతంలో ఎస్సై కి పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, డంప్ సమాచారం అందించగా ఎస్సై సదరు అమ్మకం దారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో ఎస్సై ను నమ్మకుండా డంప్ వివరాలు వరంగల్ టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వడం తో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి పిడిఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆమె అవినీతి ఎన్నో...

**కుట్ర బెడిసికొట్టిందిలా ..**

మండలంలో ఎస్సై సాగిస్తున్న అవినీతి భాగోతంపై అదే స్టేషన్‌కు చెందిన ఒక ఏఎస్సై దృష్టి పెట్టారు. తన అక్రమాలకు ఏఎస్సై ఎక్కడ అడ్డుతగులుతారో అన్న భయంతో, అతడిని సర్వీసు నుండి తొలగించేలా ఎస్సై మాస్టర్ ప్లాన్ వేశారు. ఇందులో భాగంగా ఒక మహిళా కానిస్టేబుల్‌ను పావుగా వాడుకుని, సదరు ఏఎస్సై తనపై అసభ్యంగా ప్రవర్తించాడని తప్పుడు కేసు పెట్టించేందుకు విఫలయత్నం చేశారు. మరో కానిస్టేబుల్ సహకారంతో ఈ కుట్రను ముందుగానే పసిగట్టిన ఏఎస్సై.. వెస్ట్ జోన్ డీసీపీని ఆశ్రయించి ఆధారాలతో సహా మొరపెట్టుకున్నారు.

**ప్రముఖ పత్రిక కథనంతో కదిలిన యంత్రాంగం**

ఈ వ్యవహారంపై మార్చి 16న ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనం పోలీస్ యంత్రాంగంలో ప్రకంపనలు సృష్టించింది. ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో ఎస్సై అక్రమాలపై అంతర్గత విచారణకు ఆదేశించారు. డీసీపీ స్వయంగా ఇద్దరు అధికారులను సీపీ వద్దకు తీసుకెళ్లి విచారణ జరపడంతో ఎస్సై అసలు రంగు బయటపడింది.

**బాధితుల కాళ్లు పట్టుకుంటున్న ఎస్సై !**

విచారణ ప్రారంభం కావడంతో ఎస్సైలో వణుకు మొదలైంది. ఇన్నాళ్లూ అధికార గర్వంతో విర్రవీగిన సదరు అధికారి.. ఇప్పుడు తాను ఎవరి వద్ద అయితే అక్రమంగా డబ్బులు వసూలు చేశారో, ఆ బాధితుల ఇళ్లకు వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నట్లు సమాచారం. "మీరు ఏం చెబితే అది చేస్తాను.. దయచేసి నేను డబ్బులు తీసుకోలేదని లెటర్ పై సంతకం పెట్టండి" అంటూ వేడుకుంటున్న దృశ్యాలు మండలవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.**తక్షణమే సస్పెండ్ చేయాలి**

బాధితులు అవినీతికి పాల్పడటమే కాకుండా, తోటి ఉద్యోగిపై కుట్రలు చేస్తూ పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చుతున్న ఎస్సైని కేవలం విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, తక్షణమే విధుల నుంచి తొలగించాలని మండల ప్రజలు మరియు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఉత్తర తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరిన ఎంపీ అర్వింద్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉత్తర తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులపై ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అభ్యర్థించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొన్ని అంశాలు ఇంకా నిర్ణయాలు ఆలస్యమవుతున్ననేపథ్యంలో ఆయన మరోసారి సోమవారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కలిసి పెండింగ్ పనులను దృష్టికి తీసుకెళ్లారు. నిజామాబాద్ జంక్షన్‌లో పిట్ లైన్, కోచింగ్ డిపో ఏర్పాటు, పలు రైళ్ల పొడగింపులు అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు ఆమోదం వంటి అంశాలు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని వీటికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. నవీపేట్, ఇందల్వాయి వద్ద అదనంగా ఆర్ ఓబిలు, డిచ్ పల్లి, అమ్మక్కపేట వద్ద ఆర్ యు బి ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జానకంపేట్ వద్ద ఆర్ యు బి విస్తరణ చేపట్టాలని తెలిపారు. నిజామాబాద్, మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్ మీదుగా తిరుపతికి రైళ్లు, నిజామాబాద్ మీదుగా వందేభారత్ ట్రైన్లను రైళ్ల పొడిగింపును త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎంపీ అర్వింద్ రైల్వే మంత్రి ని కోరారు. కాగా తాము కోరినట్టుగా ఎడపల్లి వద్ద ఆర్ ఓ బి నిర్మాణం, డిచ్ పల్లి లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు, ఆర్మూర్ -ఆదిలాబాద్ రైల్వే లైన్ పనుల మంజూరు పట్ల ఆయన రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి నిత్యం స్మరించుకోవాలి

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మన దేశ స్వాతంత్రం కోసం పోరాడి తమ ప్రాణాలను సైతం నవ్వుతూ వదులుకున్న ఎందరో మహనీయుల త్యాగాలను భారతీయులందరూ ప్రతి నిత్యము స్మరించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. మార్చ్ 23 నవ యువకులైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ప్రాణత్యాగానికి గుర్తుగా సమర్పణ దివస్ కార్యక్రమాన్ని కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కులాలు, మతాలు ప్రాంతాలు వేరువేరుగా ఉన్నప్పటికీ భారతీయులందరూ ఒకే తల్లి బిడ్డల్లాగా కలిసి ఉండటమే మన స్వతంత్ర సమరయోధుల యొక్క జీవిత ఆశయమని గుర్తు చేశారు. ప్రాణ త్యాగానికి మించిన గొప్ప త్యాగం ఇంకేది ఉండదని అలాంటిది వేలాది మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను ఈ దేశం కోసం వదిలిపెట్టారని ఆయన తెలిపారు. నవ యువకులుగా ఉన్న అతిపిన్న వయసు గల యువకులు భగత్ సింగ్, అతని స్నేహితులు రాజ్ గురు, సుఖదేవ్ ఉరి కొయ్యలను సైతం నవ్వుతూ ముద్దాడి మెడలో వేసుకున్నారని తమ చివరి కోరిక ఏమిటి అంటే భారతమాతకు జై అని కలిసి నినదించాలని అన్నట్టుగా మనకు చరిత్ర పుస్తకాలు చెబుతున్నాయన్నారు. ఇటువంటి మహనీయుల స్ఫూర్తిగాతలను మనందరం తప్పకుండా చదవాలని దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత కోసం ఎన్నో విశేషమైన కార్యక్రమాలను రూపొందిస్తున్నదని అందులో భాగంగానే జాతీయ స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అందులో యువతీ యువకులందరూ ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. వారి వారి షెడ్యూల్ లో కూడా తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనురాధ, కళాశాల సిబ్బంది, యువతి, యువకులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో రాణించాలి: బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పిలుపు



**అక్షర విజేత, దుండిగల్ :-** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే దిశగా మరో ముఖ్యమైన కార్యక్రమం జరిగింది. దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని సూచించారు. గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు భావన, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడటంతో పాటు, స్నేహబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తాయని అన్నారు.ఇలాంటి టోర్నమెంట్‌లు యువతకు తమ నైపుణ్యాలను ప్రదర్శించుకునే మంచి అవకాశమని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీపడి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ పరిధికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికెల సురేష్ ముదిరాజ్ అలాగే బౌరంపేట్‌కు చెందిన యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి. తిరుపతి, రాజు, బాలరాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అమరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తిని వెలుగెత్తి చాటుదాం




ఖమ్మం నగరంలో కాగడాల ప్రదర్శన






**విజేత ఖమ్మం ప్రతినిధి :** నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యోగానందం మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి టి యు సి ఐ జిల్లా నాయకులు సివై పుల్లయ్య ఆవుల అశోక్ కోయిల శ్రీనివాస్ పి వై ఎల్ నాయకులు ధరణి తోట రమేష్ ఉపేందర్ వెంకటేష్ పి ఓ డబ్ల్యు నాయకులు టి ఝాన్సీ, శోభ పిడిఎస్యు నాయకులు హరిచంద్ర ప్రసాద్ సురేష్ వినయ్ విష్ణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు.పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయనఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు.పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాసులు మరియుసంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొరిటికల్ గ్రామసభ...

## పలు అభివృద్ధి పనులపై సమావేశం!




**విజేత మామడ:** మండలంలోని కొరటికల్ గ్రామంలో సోమవారం రోజు గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మోతె రాజేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి కోటిఇరవై లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అభివృద్ధి పనుల్లో భాగంగా ముప్పై లక్షల రూపాయల వ్యయం తో ఎస్ హెచ్ జి ఫెడరేషన్ భవనం, 30 లక్షల రూపాయల వ్యయంతో వర్క్ షెడ్, ఫుడ్ గ్రీన్ స్టోరేజీ భవనం, ఇంకా 30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని, అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మోతె రాజేశ్వర్ ఉప సర్పంచ్ పాట్కూరి మహిపాల్ రెడ్డి, పంచాయతి సెక్రటరీ మరియు వార్డ్ మెంబర్లు టెక్నికల్ అసిస్టెంట్‌ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలుఉపాధి హామీ కూలీలు,మరియు సామాజిక తనికి బృందం పాల్గొనడం జరిగింది.

## దొమ్మేటి ఆశయాలు అనుసరణీయం

### ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**విజేత, (నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** విద్య, సమాజ సంస్కరణల ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు నేటి తరానికి అనుసరణీయమ ని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పేర్కొన్నా రు. పట్టణంలోని 27వ వార్డు రుస్తుంబాదలో దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, 19వ శతాబ్దంలోనే వెనుక బడిన వర్గాల విద్య కోసం, సామాజిక ఐక్యత కోసం వెంకటరెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి అనేక పాఠశాలలను స్థాపించి, శెట్టిబలిజ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులుగా ఆ జాతికి దిశానిర్దేశం చేశారన్నారు. సమాజంలో గౌరవం, ఐక్యతను పెంపొందించిన ఆయనను 'శెట్టిబలిజ జాతిపిత'గా ప్రజలు ఆరాధిస్తారని గుర్తు చేశారు.దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, ఎల్బీచర్ల సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు గుబ్బల వీరాస్వామి, తెలుగు యువత నియోజకవర్గ నేత నాగిడి రాంబాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమనీ హేమంత్, మండల తెలుగు యువత అధ్యక్షులు దొంగ మురళి, జోగి వీర వెంకట రాధాకృష్ణ, చెల్లుబోయిన వాసు, దొంగ పద్మారావు, మావూరి ఆనంద్ కుమార్, ఆకాశపు వేణు మరియు భారీ సంఖ్యలో శెట్టిబలిజ సోదరులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్

## ప్రజాప్రతినిధుల సన్మాన సభ

### 25నకార్యక్రమం



**విజేత చిలకలూరిపేట :** పట్టణ అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ మున్సిపల్ ప్రజాప్రతినిధులను గౌరవించుకు నేందుకు ఈ నెల 25వ తేదీ (బుధవారం) ఒక భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరుకానున్నారు. పురపాలక సంఘం మాజీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు మాజీ కౌన్సిలర్లను ఆయన స్వయంగా సన్మానించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను మాజీ మున్సిపల్ చైర్మన్ రఫాని మరియు టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా వారు పట్టణంలోని పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. జాష్టి రంగారావు (అసిస్ట్ డైరెక్టర్),జెస్సీ బర్నవాస్ (ఫార్ కార్నర్స్ డైరెక్టర్),డాక్టర్ కందిమల్ల జయమ్మ (ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ అధినేత్రి) ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రఫాని మాట్లాడుతూ, పట్టణ ప్రగతికి కృషి చేసిన ప్రజాప్రతినిధులందరినీ ఒకే వేదికపై గౌరవించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

## ముదిమాణిక్యం లో

## ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం




**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకము వారం రోజుల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటరమణ ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రారంభించారు.సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో తోడ్పడుతుందని,నేను నాకోసం కాదు సమాజం అనే అంశాన్ని ప్రతి ఒక్క వాలంటీరు గుర్తుంచుకోవలన్నారు.ఈ శిబిరంలో పరిసరాల పరిశుభ్రత,చెట్లు నాటడం, స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బి. వెంకటరమణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా ఉత్తమ నాయకత్వ లక్షణాలను పొందగలమన్నారు. వాలంటీర్లు గ్రామస్తుల స్థితిగతులను తెలుసుకోవడం కోసం పాటు ఉత్తమ సమాజ నిర్మాణ విషయంలో తగిన జ్ఞానాన్ని అర్జించగలుగుతారని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సమస్యలు తెలుసుకొని వేసవి కాలంలో నీటి సమస్యను ఏ విధంగా అధికమించాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, బడి మానేసిన పిల్లలను బడికి వచ్చేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్.రజిత, ఆంజనేయులు, ఎన్ సంతోష్,పి.విజయ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

## సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలు




**విజేత, సత్తుపల్లి :** దేశ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ థాపర్ల 95వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో విప్లవ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరవలేమన్నారు. వారు ఉరితాడును ముద్దాడి 95 సంవత్సరాలు గడిచినా దేశంలో నిజమైన స్వాతంత్ర్యం సాధించబడలేదని వ్యాఖ్యానించారు. దేశానికి భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం అవసరమని పేర్కొంటూ, యువత సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించాల్సిన బాధ్యత కలిగినవారిగా ముందుకు రావాలన్నారు. దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు, చట్టాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని విమర్శించారు. దేశ సంపదను కొద్ది మంది పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలను యువత తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్య పోటీలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దాడులను ఖండించాల్సిన అవసరం ఉందని, భారత ప్రభుత్వం తటస్థంగా వ్యవహరించకుండా అమెరికాకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో పెరుగుతున్న చమురు, గ్యాస్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం మోపుతున్నాయని, మరోవైపు నిరుద్యోగం పెరిగిపోతూ యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశంలో నిజమైన స్వేచ్ఛ, సమానత్వం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. భగత్ సింగ్ చూపిన మార్గంలో పోరాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్సా వెంకటేష్, చిన్నభద్రం, గంప కేశవరావు, దేవరాజు, గణేష్ ప్రసాద్, సుగుణమ్మ, నాగమణి, చంద్రమ్మ, నాగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లలో ఆలస్యం సహించేది లేదు



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లలో ఆలస్యం అస్సలు సహించేది లేదు అనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేది వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనులపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులే ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో డెడ్‌లైన్ ఇచ్చారని, అట్టి డెడ్ లైన్ ప్రకారం జాప్యం లేకుండా కచ్చితంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా మహాదేవపూర్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులు పురోగతిపై దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన సమాధానంపై ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఏం చేస్తారో నాకు సంబంధం లేదు,ఇచ్చిన టైమ్‌లైన్ ప్రకారం పనులు పూర్తి కావాలని ఆయనస్పష్టంచేశారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండాతాగునీరు, విద్యుత్,రహదారులు,పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని గుర్తించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యానిలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





**విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** కొమరం భీమ్ తిర్యాణి ఎండలు మండుతున్న వేళ మండల కేంద్రానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం అనిల్ అన్న యువ సైన్యం మానవత్వాన్ని చాటుకుంది. ఫౌండర్ జువ్వాజీ అనిల్ గౌడ్ ఆర్థిక సహకారంతో తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక కొమురం భీం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కూల్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ మాడవి రాజేష్ ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, బాటసారులు మరియు కూలీల దాహార్తిని తీర్చే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం స్థానిక చౌరస్తా లో గల రామాలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే గొప్ప ఆశయంతో జువ్వాజీ అనిల్ గౌడ్ తన యువ సైన్యం ద్వారా మండలంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కేవలం చలివేంద్రమే కాకుండా, విపత్కర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలవడం, విద్యార్థులకు తోడ్పాటునందించడం మరియు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటడం, రోడ్ల మరమ్మత్తు వంటి ఎన్నో కార్యక్రమాలతో అనిల్ అన్న యువ సైన్యం ప్రజల మన్ననలు పొందుతోందని ఆయన అభినందించారు మండలంలో ఫౌండేషన్ ద్వారా ఇంకా అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్,అత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్ కుమార్, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, గంభీరావుపేట్ సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, నాయకపు గూడ సర్పంచ్ ఎదుల సుమలత, తలండి సర్పంచ్ నైతం మంగు, బొల్లం శంకర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మడవి బొజ్జిరావు, గ్రామ పటేల్ పర్వత్ రావు, మల్యాల అశోక్, కళ్యాణపు తిరుపతి పులి వెంకటేష్ చంద్రమౌళి,రామ్,ప్రసాద్, తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా మాతృదేవోభావ

### అనాధాస్రానికి అప్పన్న హస్తం

### జీవితాంతం పేదలకు సహాయం అందిస్తా:

### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**విజేత మహేశ్వరం :** ఐరన్, మెటీరియల్ అందటంపై నిర్వాహకులు గిరి కృతజ్ఞతలు. పేదలకు, అభాగ్యులకు, పేద విద్యార్థులకు నిరంతరం కేఎల్ఆర్,ట్రస్ట్ ద్వారా సేవ చేసే భాగ్యం కలగటం తన అదృష్టమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, కేఎల్ఆర్ , ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.జిహెచ్ఎంసి డివిజన్ నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవో భవ అనాథాశ్రమానికి రూ.10 లక్షల విలువ చేసే భవన నిర్మాణ ఇనుము సహా మెటీరియల్ అందజేశారు ట్రస్ట్ నిర్వాహకులు. అభాగ్యులు, నిరుపేదలు, మతిస్థిమితం లేని వారికి ఆశ్రమం కల్పిస్తున్న గట్టు గిరి,ని కేఎల్ఆర్,అభినందించారు. నూతన ఆశ్రమంలో జరుగుతున్న పనులను లక్ష్మారెడ్డి, గతంలో పరిశీలించారు. తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షల విలువైన మెటీరియల్ ను పంపటంతో అనాథాశ్రమ నిర్వాహకులు గట్టు గిరి సంతోషం వ్యక్తం చేశారు. సేవకుడే నాయకుడు: కాంగ్రెస్ నేతలు,సేవకుడే నాయకుడు అంటూ పదేపదే మాట చెప్పే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని నాదర్ గుల్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పేదల కోసం కెఎల్ఆర్ , ట్రస్ట్ స్థాపించి ఎందరికో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఓట్ల కోసం కాకుండా పేద విద్యార్థుల కోసం సైతం లీడిండియా స్థాపించి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను, నైపుణ్య శిక్షణను నేటి తరానికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అందిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం హస్తం పార్టీ నేతలు గుర్తు చేశారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు

## కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది - ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం





**విజేత . బుట్టాయగూడెం :** రైతుల సంక్షేమం , వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా రైతన్నా మీకోసం వారోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుట్టాయగూడెం మండలం నూతి రామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలను తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. గ్రామాలలో ఉన్న రైతుల వద్దకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు నేరుగా వారి వద్దకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని బొరగం శ్రీనివాస్ తెలియజేశారు. పాడి , ఆక్వా ,ఉద్యానవన , పౌల్ట్రీ రైతుల సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. ఈ వారోత్సవాల ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక సాయం నేరుగా ప్రభుత్వం అందిస్తుందని బొరగం శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, పూనం పాదయ్యా పాల్గొన్నారు.

## కివీస్ గడ్డపై టీ20 లీగ్ సందడి..

## ఐపీఎల్ తరహాల్గో20ని ప్రకటించిన న్యూజిలాండ్ క్రికెట్

జనవరి 2027 నుంచి న్యూజిలాండ్ తన సొంత టీ20 లీగ్ ఛ్గీ20ని ప్రారంభించనుంది. 6 జట్లు, ప్రైవేట్ ఓనర్లతో ఐపీఎల్ తరహాలో ఈ టోర్నీ జరగనుంది. మహిళల క్రికెట్ లీగ్ కూడా దీనిలో భాగంగా ఉంటుంది.



భారతదేశంలో ఐపీఎల్ సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇప్పుడు అదే బాటలో ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా నడుస్తోంది. ఆస్ట్రేలియాలో బిగ్ బాష్, యూఏఈలో ఐఎల్ టీ20, అమెరికాలో మేజర్ లీగ్ క్రికెట్ ఇలా ప్రతి దేశం తమకంటూ ఒక సొంత బ్రాండ్‌ను సృష్టించుకుంటున్నాయి. తాజాగా ఈ రేసులోకి క్రికెట్ అంటే ఎంతో క్రమశిక్షణతో ఆడే న్యూజిలాండ్ కూడా చేరింది. ఇప్పటివరకు అక్కడ జరుగుతున్న సూపర్ స్మాష్ స్థానంలో సరికొత్త హంగులతో ఛ్గీ20 ఫ్రాంచైజీ లీగ్‌ను ప్రారంభించాలని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం.. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న దేశీయ టీ20 టోర్నమెంట్ సూపర్ స్మాష్ స్థానంలో ఛ్గీ20 పేరుతో ఒక ఫ్రాంచైజీ లీగ్ ప్రారంభం కానుంది. ఈ లీగ్‌లో మొత్తం 6 జట్లు ఉంటాయి. ఐపీఎల్ తరహాలోనే ఈ జట్లకు ప్రైవేట్ యజమానులు ఉంటారు. జనవరి 2027లో ఈ లీగ్ అట్టహాసంగా ప్రారంభం కానుంది. కేవలం పురుషుల క్రికెట్ మాత్రమే కాకుండా, మహిళల క్రికెట్‌ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మహిళల టీ20 లీగ్‌ను కూడా దీనిలో భాగంగా నిర్వహించనున్నారు. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు అధ్యక్షురాలు లిండన్ మాట్లాడుతూ.. ఈ లీగ్ కేవలం వినోదం కోసమే కాకుండా స్థానిక యువ క్రికెటర్లకు ఒక గొప్ప వేదిక కావాలని ఆకాంక్షించారు. ప్రతి టీమ్‌లో స్థానిక స్టార్ క్రికెటర్లు ఉండాలని, తద్వారా యువ ఆటగాళ్లు తమ హీరోలతో కలిసి ఆడుతూ నేర్చుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. మొదట్లో ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్‌లో న్యూజిలాండ్ జట్లను చేర్చాలని చర్చలు జరిగినప్పటికీ, చివరికి తమకంటూ ఒక సొంత లీగ్ ఉండటమే మేలని బోర్డు నిర్ణయించుకుంది. న్యూజిలాండ్‌లో క్రికెట్ కంటే రగ్బీకి ఎక్కువ ఆదరణ ఉంటుంది. అయితే, ప్రైవేట్ ఇన్వెస్టర్లు క్రికెట్ లీగ్‌లోకి రావడం వల్ల బోర్డుకు భారీగా ఆదాయం సమకూరనుంది. ఐపీఎల్ ద్వారా బీసీసీఐ ఎలాగైతే ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డుగా ఎదిగిందో, న్యూజిలాండ్ కూడా అదే బాటలో నడవాలని చూస్తోంది. ఆర్థికంగా బలం చేకూరితే, క్రికెటర్లకు ఇచ్చే పారితోషికాలు కూడా పెరుగుతాయి, తద్వారా ఆటగాళ్లు విదేశీ లీగ్‌ల వైపు మొగ్గు చూపకుండా తమ దేశం తరపున ఆడేందుకు ప్రాధాన్యత ఇస్తారు. ప్రస్తుతం సౌత్ ఆఫ్రికా పాకిస్థాన్ , బంగ్లాదేశ్ వెస్టిండీస్ వంటి లీగ్‌లు ఇప్పటికే సక్సెస్ అయ్యాయి. ఈ లీగ్‌ల వల్ల కొత్త టాలెంట్ వెలుగులోకి రావడమే కాకుండా, క్రికెట్ గ్లోబల్ మార్కెట్ కూడా పెరుగుతోంది. న్యూజిలాండ్ కూడా ఈ కొత్త లీగ్‌తో గ్లోబల్ క్రికెట్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని భావిస్తోంది. ఐపీఎల్ టీమ్ ఓనర్లు ఎవరైనా కివీస్ లీగ్‌లో జట్లను కొనుగోలు చేస్తారేమో చూడాలి.

## ‘ధోనీ సార్, 60ఏళ్ల దాకా మీరు

## IPL ఆడగలరు‘- తమిళ స్టార్ హీరో

2026- చెన్నై సూపర్ కింగ్స్ రోర్ 2026 ప్రోగ్రామ్ - ఈవెంట్లో పాల్గొన్న క్రికెటర్లు



గత కొన్నేళ్లుగా ఐపీఎల్ ముగుస్తుందంటే చాలు, ‘వచ్చే ఏడాది ధోనీ ఉంటాడా, ‘ధోనీ ఇక ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చేస్తాడా‘ అనే ప్రశ్నలు అందరిలోనూ మెదులుతున్నాయి. ఈ ప్రశ్నకు ధోనీ కూడా స్పందిస్తూ ‘కచ్చితంగా వచ్చే ఏడాది ఐపీఎల్ లో నన్ను చూస్తారు!‘ అంటూ సమాధానం చెప్పుకుంటూ వస్తున్నాడు. అయితే ఈ క్యాష్ రిచ్ లీగ్ మరో కొత్త సీజన్ కు టైమ్ వచ్చేసింది. మరో ఐదు రోజుల్లోనే ఐపీఎల్ 19వ ఎడిషన్ షురూ కానుంది. ఈ నేపథ్యంలో 44ఏళ్ల ధోనీకి ఈసారి కూడా ఈ ప్రశ్న ఎదురవడం పక్కా! కానీ, ఈసారి అతడు ఎలాంటి జవాబిస్తాడో అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. ఈ క్రమంలో తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ వ్యాఖ్యలు ఆందరినీ ఆకట్టుకుంటున్నాయి. ధోనీకి ఉన్న ఫిట్ నెస్ తో అతను 60ఏళ్ల దాకా ఐపీఎల్ ఆడగలడని శివకార్తికేయన్ అన్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా తాజాగా ‘రోర్ 2026‘ (=ఘీతీ 2026) పేరిట ఓ కార్యక్రమం నిర్వహించింది. ఈ ఈవెంట్ లో పాల్గొన్న నటుడు శివకార్తికేయన్ ధోనీ ఐపీఎల్ కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

ట్రై చేస్తా- ధోనీ

“ఇదే ఐపీఎల్ మీకు చివరి సీజనా అని కొన్నేళ్ల కిందట అడిగినప్పుడు ‘కచ్చితంగా కాదు‘ అని ఆన్సర్ చెప్పారు. అయితే ప్రతీ సీజన్ లోనూ మీ నుంచి ఇదే ఆన్సర్ రావాలని కోరుకుంటున్నాం. సార్, మీరు ఇప్పటికీ చాలా ఫిట్ గా ఉన్నారు. ఈ ఫిట్ నెస్‌తో 60ఏళ్ల దాకా ఆడొచ్చు (సరదాగా)‘ అని అన్నారు. దీనికి ధోనీ రిప్లై ఇస్తూ ‘అది చాలా కష్టం కానీ ట్రై చేస్తా‘ అని చెప్పారు. ధోనీ సమాధానంతో ఆడియెన్స్ ఒక్కసారిగా ఈలలు, కేరింతలు, చప్పట్లతో మార్మోగిపోయింది.

రైనా- హెడన్ కు అరుదైన గౌరవం

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాళ్లు సురేశ్ రైనా, మాథ్యూ హెడెన్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఇద్దరు క్రికెటర్లను సీఎస్కే ఫ్రాంచైజీ తమ మొట్టమొదటి హాల్ ఆఫ్ ఫేమ్ లో చేర్చింది. ఈ కార్యక్రమంలో జ్ఞాపికలను అందజేస్తూ రైనా, హెడెన్ ను సీఎస్కే మేనేజ్ మెంట్ సత్కరించింది. దీంతో చెన్నై హాల్ ఆఫ్ ఫేమ్ లో చోటు దక్కించుకున్న తొలి ప్లేయర్లుగా ఈ ఇద్దరూ రికార్డు కొట్టారు. పీఎల్ లో రైనా సీఎస్కే జట్టులో కీలక ప్లేయర్ గా ఎదిగాడు. 2008 నుంచి 2021 దాకా చెన్నైకు ఆడాడు. మధ్యలో రెండేళ్లు (2016, 2018) గుజరాత్ లయన్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక సీఎస్కే టైటిల్ సాధించిన ఐదు సందర్భాల్లో రైనా నాలుగు సందర్భాల్లో (2010, 2011, 2018, 2021) జట్టు సభ్యుడు. అలాగే జట్టు విజయాల్లో అనేకసార్లు కీలక పాత్ర పోషించాడు. 2010, 2014లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు సైతం నెగ్గాడు. అతడు ఐపీఎల్ లో చెన్నై తరఫున 5529 పరుగులు చేశాడు. ఇక ఆస్ట్రేలియాన్ లెజెండ్ హెడెన్ 2008- 2010 మధ్యలో మూడు సీజన్లలో చెన్నై తరఫున బరిలో దిగాడు. ఈ సీజన్లలో హెడెన్ అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా 2009లో 572 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్నాడు. కాగా, ఈ ఎడిషన్ లో మార్చి 30న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో చెన్నై సూపర్ కింగ్స్ గువాహటి వేదికగా తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు షురూ కానుంది. ఈసారి యువ నాయకుడు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో సీఎస్కే బరిలో దిగనుంది.

## ఐసీసీ అవార్డుల్లో భారత్, పాక్ జోరు..

## ఫర్హాన్, అరుంధతి రెడ్డిలదే హవా

ఐసీసీ ఫిబ్రవరి నెలకు గాను పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్, భారత బౌలర్ అరుంధతి రెడ్డిలను ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపిక చేసింది. ముఖ్యంగా ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన చేసినందుకు ఫర్హాన్ కు ఈ గౌరవం దక్కింది.

అంతర్జాతీయ క్రికెట్ మండలి ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రకటించింది. ఈసారి భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు చెరో అవార్డును దక్కించుకోవడం విశేషం. పురుషుల విభాగంలో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్, మహిళల విభాగంలో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన చేసినందుకు ఫర్హాన్ కు ఈ గౌరవం దక్కింది.

సాహిబ్‌జాదా ఫర్హాన్

పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో మునుపెన్నడూ లేని విధంగా చెలరేగిపోయాడు. పాకిస్థాన్ జట్టు సూపర్-8 దశలోనే నిష్క్రమించినప్పటికీ, ఫర్హాన్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. కేవలం 6 ఇన్నింగ్స్‌ల్లోనే 76.6 సగటుతో 383 పరుగులు రాబట్టాడు. ఇందులో రెండు అద్భుతమైన సెంచరీలు ఉండటం గమనార్హం. 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అతడు, టోర్నీలో ఏకంగా 18 సిక్సర్లు, 37 ఫోర్లతో స్టేడియాలను హోరెత్తించాడు. ఈ నిలకడైన ప్రదర్శనే అతడిని ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలబెట్టింది.

అరుంధతి రెడ్డి

మహిళల క్రికెట్‌లో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఫిబ్రవరి నెలలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరిగిన టీ20 సిరీస్‌లో అరుంధతి తన స్వింగ్ బౌలింగ్‌తో

## ‘ఫెరారీలో వెళ్తున్నా నేను హనుమాన్ చాలీసానే వింటాను‘- హార్దిక్ పాండ్య

### ఐపీఎల్ 2026- హార్దిక్ పాండ్య లేటెస్ట్ కామెంట్స్






ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య క్రీడా వర్గాల్లో ఎప్పుడూ హాట్‌టాపిక్ గా నిలుస్తుంటాడు. రీసెంట్ గా అత్యంత ఖరీదైన ఫెరారీ 12 సిలిండ్రి ‘ఖీవతీతీఝతీఱ 12జఱశ్రీఱఅనతీఱ‘ కారును కొనుగోలు చేశాడు. దీని ఖరీదు రూ.8 కోట్లకు పైమాటే. ఈ లగ్జరీ కారులో పాండ్య రీసెంట్ గా తన గర్ల్ ఫ్రెండ్ తో కలిసి చక్కర్లు కొట్టిన వీడియోలు వైరల్ గా మారాయి. దీంతో అతడి లగ్జరీ లైఫ్ గురించి మరోసారి నెట్టింట చర్చ మొదలైంది. ఈ క్రమంలో హార్దిక్ తాజాగా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం హార్దిక్ ఐపీఎల్ ప్రిపరేషన్స్ లో బిజీగా ఉన్నాడు. తాజాగా జట్టు బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌తో ముంబయిలో ఓ ఈవెంట్ లో పాల్గొన్నాడు. ఇందులో అతడు మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఏ పాట కూడా ఇవ్వలేదని పేర్కొన్నాడు. తాను ఫెరారీ కారులో వెళ్తున్నప్పటికీ జర్నీ చేసేటప్పుడు ‘హనుమాన్ చాలీసా‘నే వింటానని తెలిపాడు. ‘నాకు ఫెరారీ కారు ఉంది. అది ఎంత లగ్జరీ అయినప్పటికీ అందులో వెళ్తుంటే నేను హనుమాన్ చాలీసానే వింటాను. ఏ పాట కూడా హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఇవ్వలేదు. దీనిని అందరూ అంగీకరించాల్సిందే!‘ అని హార్దిక్ చెప్పాడు. అయితే అత్యంత ఖరీదైన వాచీలు ధరించడం నుంచి లగ్జరీ కార్లలో తిరగడం దాకా హార్దిక్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఇటీవల భారత్ టీ20 వరల్డ్ కప్ నెగ్గిన సందర్భంలో మైదానంలో తన గర్ల్ ఫ్రెండ్ మహీకా శర్మతో హార్దిక్ చేసుకున్న సంబరాలు కాంట్రవర్సీ అయ్యాయి.

కెప్టెన్సీ నుంచి పాండ్య తప్పుకోవాలి!

మరో 5 రోజుల్లో లీగ్ ప్రారంభం ఉండగా, ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ విషయంలో మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాండ్య తనకు తానుగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని అన్నాడు. అలాగే ఇటీవల భారత్ కు వరల్డ్ కప్ సాధించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మేనేజ్ మెంట్ జట్టు పగ్గాలు అప్పగించాలని తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషిస్తూ పేర్కొన్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, పాండ్యాతో కలిసి ఈ విషయమై ఫ్రాంచైజీ మేనేజ్ మెంట్ చర్చించాలని అన్నాడు. ‘ఈ ఏడాది సూర్య కెప్టెన్ గా ఉండాలి. అయితే ఇక్కడ హార్దిక్ మంచి నాయకుడే. కానీ విచిత్రమేంటంటే ప్రస్తుతం అతడి కెప్టెన్సీలోనే టీ20 వరల్డ్ కప్ లు గెలిచిన ఇద్దరు ఆడుతున్నారు. వాస్తవానికి సూర్య కెప్టెన్సీ ఇవ్వాలి. కానీ మేనేజ్ మెంట్ మాత్రం పాండ్యకే మొగ్గు చూపుతుందేమో‘ అని కృష్ణమాచారి శ్రీకాంత్ అన్నాడు.

అదే నా టార్గెట్:

పాండ్య కాగా, ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబయి ఇండియన్స్ కు ఆరో టైటిల్ అందించడమే తన లక్ష్యమని హార్దిక్ అన్నాడు. జట్టులో ఇప్పటికే ఘనమైన వారసత్వం ఉందని, ఆ లెగసీని ముందుకు తీసుకెళ్లడమే తన పని అని పేర్కొన్నాడు. టీమ్ లో అందరూ శక్తి వంచన లేకుండా ఆడేందుకు సిద్ధంగా ఉన్నారని, అత్యుత్తమ ఆటకు తమ జట్టు ప్రతిబింబంలా నిలవాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు.

ముంబై ఇండియన్స్ స్క్వాడ్ 2026

రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, డానిష్ మాలెవార్, మయాంక్ రావత్, క్వింటన్ డి కాక్, ర్యాన్ రికెల్టన్, రాబిన్ మింజ్, హార్దిక్ పాండ్య (కెప్టెన్), విల్ జాక్స్, మిచెల్ శాంట్నర్, కార్బిన్ బాష్, శార్దూల్ ఠాకూర్, ఘజన్‌ఫర్, అధర్వ అంకోలేకర్, రఘు శర్మ, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, మహ్మద్ ఇజార్

## ఐపీఎల్ లో హ్యాట్రిక్ మ్యాజిక్- 19ఏళ్లలో ఆ ముగ్గురు బౌలర్ల రికార్డులే వేరు!

**ఐపీఎల్ చరిత్రలో తొలి హ్యాట్రిక్ వీరుడిగా లక్ష్మీపతి బాలాజీ- మూడు హ్యాట్రిక్కులతో ఎవరికీ అందని రికార్డు సృష్టించిన సీనియర్ స్పిన్నర్- ఒకే సీజన్ లో రెండు హ్యాట్రిక్కులు తీసిన ఏకైక ఆటగాడు అతనే**









క్రికెట్ లో బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతుంటే బౌలర్లు తమదైన వ్యూహాలతో చెక్ పెడుతుంటారు. అయితే కేవలం మూడు బంతుల్లోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసే ‘హ్యాట్రిక్‘ మ్యాజిక్ మాత్రం ఎప్పుడూ ఒక ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. ఐపీఎల్ 19 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఇప్పటివరకు మొత్తం 23 సార్లు ఈ అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. 2008లో మొదలైన ఈ లీగ్ లో ఎందరో దిగ్గజ బౌలర్లు తమ స్పిన్, స్పీడ్ తో బ్యాటర్లను బోల్తా కొట్టించి హ్యాట్రిక్ క్లబ్ లో చేరారు. పరుగుల వరద పారే ఈ లీగ్ లో బౌలర్లు తమ ఆధిపత్యాన్ని చాటుకున్న ఆ అద్భుత హ్యాట్రిక్ గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

తొలి హ్యాట్రిక్ రికార్డు

ఐపీఎల్ చరిత్రలో మొట్టమొదటి హ్యాట్రిక్ నమోదు చేసిన ఘనత లక్ష్మీపతి బాలాజీకి దక్కుతుంది. 2008లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతూ పంజాబ్ కింగ్స్ పై ఆయన ఈ రికార్డ్ అందుకున్నారు. ఆఖరి ఓవర్ లో పంజాబ్ గెలవడానికి 19 పరుగులు కావాల్సిన సమయంలో, వరుసగా ఇర్ఫాన్ పఠాన్, పీయూష్ చావ్లా, విఆర్వీ సింగ్ లను అవుట్ చేసి బాలాజీ హ్యాట్రిక్ పూర్తి చేశారు. అదే మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి బెస్ట్ బౌలర్ గా నిలవడం విశేషం. చెన్నై గడ్డపై జరిగిన ఈ అద్భుతం ఇప్పటికీ అభిమానుల గుండెల్లో నిలిచిపోయింది.

అమిత్ మిశ్రా అరుదైన ఫీట్- మూడు సార్లు హ్యాట్రిక్

ఐపీఎల్ హ్యాట్రిక్ ల జాబితాను ఒకసారి గమనిస్తే లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా పేరు అగ్రస్థానంలో కనిపిస్తుంది. అతను తన కెరీర్ లో ఏకంగా మూడు సార్లు హ్యాట్రిక్కులు సాధించి ఎవరికీ అందని రికార్డును అందుకున్నారు. విశేషం ఏమిటంటే, ఈ మూడు హ్యాట్రిక్కులను మూడు వేర్వేరు జట్ల తరపున (ఢిల్లీ క్యాపిటల్స్, డెక్కన్ చార్జర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్) సాధించారు. బ్యాటర్లను బురిడీ కొట్టించడంలో మిశ్రా చూపించిన ఆ స్పిన్ మ్యాజిక్ ఐపీఎల్ లోనే టాప్ హైలైట్స్ అని చెప్పవచ్చు.

యువరాజ్ సింగ్ రికార్డు- ఒకే సీజన్ లో రెండు సార్లు

భారత మాజీ స్టార్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ బౌలింగ్‌లోనూ తనదైన ముద్ర వేశారు. 2009 సీజన్లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతూ ఏకంగా రెండు సార్లు హ్యాట్రిక్కులు పడగొట్టారు. ఒకే సీజన్లో రెండు హ్యాట్రిక్కులు తీసిన ఏకైక బౌలర్‌గా యువరాజ్ ఒక రికార్డ్ సృష్టించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆ సీజన్ మొత్తంలో అతను తీసిన వికెట్లు కేవలం ఆరు మాత్రమే, ఆ ఆరూ ఈ రెండు హ్యాట్రిక్కుల రూపంలోనే రావడం గమనార్హం. రోహిత్ శర్మ కూడా అదే ఏడాది హ్యాట్రిక్ తీయడంతో 2009 సీజన్లో అత్యధికంగా మూడు హ్యాట్రిక్కులు నమోదయ్యాయి.

చాహల్ లేటెస్ట్ మ్యాజిక్

ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ యుజ్వేంద్ర చాహల్, తన హ్యాట్రిక్‌ల జాబితాను కూడా పెంచుకుంటున్నారు. ఐపీఎల్ 2025 సీజన్లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ సాధించారు. 19వ ఓవర్లో వరుసగా దీపక్ హుడా, అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్‌ల వికెట్లు తీసి చాహల్ ఈ ఘనత అందుకున్నారు. దీంతో మిశ్రా, యువరాజ్ సరసన మల్టిపుల్ హ్యాట్రిక్ లు తీసిన బౌలర్ల జాబితాలో చాహల్ కూడా చేరారు.

శామ్ కరన్ వెరైటీ రికార్డు- రెండు ఓవర్ల హ్యాట్రిక్


ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ శామ్ కరన్ ఐపీఎల్‌లో ఒక వెరైటీ హ్యాట్రిక్ రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆడుతున్నప్పుడు రెండు వేర్వేరు ఓవర్లలో కలిపి హ్యాట్రిక్ పూర్తి చేశారు. ఒక ఓవర్ చివరి బంతికి వికెట్ తీసి, తన తదుపరి ఓవర్లోని మొదటి రెండు బంతులకు వికెట్లు పడగొట్టడం ద్వారా ఈ ఫీట్ సాధించారు. ఐపీఎల్‌లో రెండు వేర్వేరు ఓవర్ల స్పెల్స్‌లో కలిపి హ్యాట్రిక్ తీసిన ఏకైక బౌలర్‌గా శామ్ కరన్ గుర్తింపు పొందారు.

టీమ్స్, వేదికల రికార్డులు

ఇక జట్ల పరంగా చూస్తే పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు అత్యధికంగా చెరో 5 హ్యాట్రిక్కులు సాధించి టాప్‌లో ఉన్నాయి. అంటే ఈ జట్ల బౌలర్లు ప్రత్యర్థి టీమ్‌లను ఎక్కువగా హ్యాట్రిక్కులతో దెబ్బతీశారు. ఇక దురదృష్టవశాత్తూ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అత్యధికంగా 4 సార్లు హ్యాట్రిక్కులకు బలైంది, అంటే ఈ టీమ్ బ్యాటర్లు నాలుగు సార్లు వరుసగా వికెట్లు ఇచ్చుకున్నారు. ఇక మైదానాల విషయానికి వస్తే, అహ్మదాబాద్, బెంగళూరు స్టేడియాలు హ్యాట్రిక్కులకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. ఈ రెండు వేదికల్లోనే అత్యధికంగా చెరో మూడు సార్లు బౌలర్లు ఈ అరుదైన హ్యాట్రిక్ ఫీట్ సాధించారు. ఓవర్సీస్ ప్లేయర్లలో దక్షిణాఫ్రికా పేసర్ మఖాయ ఎన్తిని ఐపీఎల్‌లో తొలి ఓవర్సీస్ హ్యాట్రిక్ వీరుడిగా నిలిచారు. ఐపీఎల్‌లో హ్యాట్రిక్ సాధించడం అనేది కేవలం అదృష్టం మాత్రమే కాదు, బౌలర్‌కు టాలెంట్ కూడా హై రేంజ్‌లోనే ఉండాలి. ఇక రాబోయే సీజన్లలో మరెంత మంది ఈ హ్యాట్రిక్ క్లబ్‌లో చేరుతారో చూడాలి.

## క్రికెట్‌లో హ్యాట్రిక్ అంటే ఏంటి ఆ పేరు ఎలా వచ్చింది దీని వెనుక ఉన్న అసలు కథ ఇదే

**క్రికెట్‌లో హ్యాట్రిక్ పదం 1858లో మొదలైంది. బౌలర్ స్టీఫెన్సన్ వరుసగా 3 వికెట్లు తీసినందుకు అభిమానులు టోపీని బహుమతిగా ఇవ్వడంతో హ్యాట్రిక్ అనే పేరు స్థిరపడిపోయింది. మూడు వికెట్లు తీయడం గొప్ప ట్రిక్ అని భావించి, దానికి హ్యాట్ జోడించి.. కాలక్రమేణా హ్యాట్రిక్ అని పిలవడం అలవాటుగా మారింది.**



క్రికెట్ మైదానంలో బ్యాటర్లు సెంచరీలు బాదితే వచ్చే కిక్కు ఒక ఎత్తు అయితే, బౌలర్ వరుసగా మూడు బంతుల్లో ముగ్గురు బ్యాటర్లను పెవిలియన్ పంపితే వచ్చే జోష్ మరో ఎత్తు. దీనినే మనం హ్యాట్రిక్ అని పిలుచుకుంటాం. అయితే, అస్సలు ఈ హ్యాట్రిక్ అనే పదానికి, క్రికెట్‌కు సంబంధం ఏంటి? మూడు వికెట్లు తీస్తే హ్యాట్ (టోపీ) అని ఎందుకు అంటారు? దీని వెనుక 168 ఏళ్ల నాటి ఒక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. ఆ విశేషాలేంటో వివరంగా తెలుసుకుందాం.

### 1858లో మొదలైన అసలు కథ

హ్యాట్రిక్ అనే పదం 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్ గడ్డపై పుట్టింది. 1858లో జరిగిన ఒక మ్యాచ్ ఈ పదానికి పునాది వేసింది. హీత్‌ఫీల్డ్ హార్మన్ స్టీఫెన్సన్ అనే బౌలర్ ఆ రోజుల్లో రౌండ్ ఆర్మ్ బౌలింగ్‌తో బ్యాటర్లను హడలెత్తించేవాడు. ఆయన ఆల్ ఇంగ్లాండ్ టీమ్ తరపున ఆడుతూ హలామ్ అండ్ స్టేప్లీ జట్టుపై వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఆ కాలంలో ఇది ఒక అసాధారణమైన ఘనత. స్టీఫెన్సన్ ప్రదర్శనకు ఫిదా అయిన అభిమానులు, తోటి ఆటగాళ్లు ఆయనను వినూత్నంగా గౌరవించాలని అనుకున్నారు.

### వికెట్లకు.. టోపీకి లింక్ ఏంటి

స్టీఫెన్సన్ వరుసగా మూడు వికెట్లు తీసిన తర్వాత, మైదానంలోని అభిమానులందరూ కలిసి చందాలు పోగుచేశారు. ఆ డబ్బుతో ఒక కొత్త హ్యాట్(టోపీ)ని కొని, దాన్ని స్టీఫెన్సన్‌కు బహుమతిగా ఇచ్చారు. అంటే, వరుసగా మూడు వికెట్లు తీసిన బౌలర్‌కు ఒక టోపీని బహుమతిగా ఇచ్చే సంప్రదాయం అక్కడ మొదలైంది. మూడు వికెట్లు తీయడం అనేది ఒక గొప్ప ట్రిక్ అని భావించి, దానికి హ్యాట్ బహుమతిని జోడించి.. కాలక్రమేణా ఆ ఘనతను హ్యాట్రిక్ అని పిలవడం అలవాటుగా మారింది.

### అచ్చులో కనిపించిన తొలి హ్యాట్రిక్

ఈ పదం మొదట వాడుకలోకి వచ్చినప్పటికీ, 1878-79లో ఫ్రెడ్ స్పాఫోర్త్ టెస్ట్ క్రికెట్‌లో మొదటి హ్యాట్రిక్ సాధించినప్పుడు వార్తాపత్రికలు తొలిసారిగా హ్యాట్రిక్ అనే పదాన్ని అధికారికంగా వాడాయి. అప్పటి నుంచి క్రికెట్ భాషలో ఈ పదం విడదీయలేని భాగమైపోయింది. నేడు క్రికెట్ మాత్రమే కాదు.. హాకీ, ఫుట్‌బాల్ వంటి క్రీడల్లో కూడా వరుసగా మూడు గోల్స్ చేసినా లేదా మూడు విజయాలు సాధించినా హ్యాట్రిక్ అని పిలుస్తున్నారు. కానీ దీని మూలాలు మాత్రం 1858 నాటి క్రికెట్ మైదానంలోనే ఉన్నాయి.

ఆధునిక క్రికెట్‌లో హ్యాట్రిక్ ప్రాముఖ్యత

నేటి టీ20, వన్డే క్రికెట్‌లో హ్యాట్రిక్ తీయడం మరింత కష్టతరంగా మారింది. బ్యాటర్లు ఎదురుదాడి చేస్తున్న తరుణంలో, బౌలర్ తన నైపుణ్యాన్ని ఉపయోగించి మూడు వరుస వికెట్లు తీయడం అనేది అత్యున్నత ప్రదర్శనగా పరిగణించబడుతుంది. భారత్ తరపున చేతన్ శర్మ మొదలుకొని కపిల్ దేవ్, కుల్దీప్ యాదవ్, షమీ వంటి బౌలర్లు అంతర్జాతీయ వేదికలపై హ్యాట్రిక్ తీసి చరిత్ర సృష్టించారు. కాబట్టి, వచ్చేసారి ఏదైనా మ్యాచ్‌లో బౌలర్ హ్యాట్రిక్ తీసినప్పుడు.. అది కేవలం మూడు వికెట్లు మాత్రమే కాదు, 160 ఏళ్ల నాటి ఒక అద్భుతమైన సంప్రదాయంగా గుర్తుండిపోతుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com